113. వఖా లతిల్ యహూదు- లైసతిన్-నసారా-అలా-షైయిన్-వఖా లతిన్-నసారా-లైసతిల్-యహూదు తలా-షైఇన్- వహుమ్-యత్-లూనల్-కితాబ-కజా-లిక-ఖాలల్-లజీన-లాయత్-లమూన-మిస్‌ల-ఖౌలి-హిమ్-ఫల్లాహు-యహ్-కుము-బైనహుమ్-యౌమల్-ఖియా-మతి-ఫీమా-కానూ-ఫీహి-యఖ్-తలి-ఫూన్. 114. వమన్-అజ్-లము మిమ్మమ్-మనతా-మసా-జి-దల్లాహి-అయ్-యుజ్‌కర-ఫీహస్-ముహూ-వ-సతా-ఫీ-ఖరా-బిహా-ఉలా-ఇక-మాకాన-లహుమ్ అయ్ యద్-ఖులూహా-ఇల్లా ఖాఇఫీన్, లహుమ్-ఫిద్-దున్‌యా-ఖిజ్-యున్-వల-హుమ్‌ఫిల్-ఆఖి-రతి-తజా-బున్-అజీమ్. 115. వలిల్లా-హిల్-మష్-రిఖు-వల్-మగ్-రిబు-ఫ-ఐనమా-తువల్లూ-ఫ-సమ్మవజ్-హుల్లాహి-ఇన్నల్లాహ-వాసి-ఉన్-తలీమ్. 116. వ-ఖాలుత్-తఖ-జల్లాహు-వలదన్-సుబ్-హానహూ-బల్-లహూ-మాఫిస్ సమా-వాతి-వల్ అర్‌జి-కుల్లుల్ - లహూ-ఖాని-తూన్. 117. బదీఉస్‌సమా-వాతి-వల్-తర్ జి-వఇజా-ఖజా-అమ్-రన్-ఫఇన్నమా-యఖూలు-లహూ-కున్-ఫయకూన్. 118. వ-ఖాలల్-లజీన-లాయత్-లమూన-లౌలా-యుకల్-లిము-నల్లాహు-ఔ-తాతీనా-ఆయతు-కజాలిక-ఖాలల్-లజీన-మిన్-ఖిబ్-లిహిమ్-మిస్‌ల-ఖౌ-లిహిమ్-తషా-బహత్-ఖులూ బుహుమ్-ఖద్-బై-యన్నల్-ఆయాతి-లి-ఖౌమిన్-యూఖినూన్. 119. ఇన్నా-అర్-సల్-నాక-బిల్-హఖ్ ఖీ-బషీరన్-వ-నజీ-రన్-వలాతుస్-అలు-అన్-అస్-హాబిల్-జహీమ్.



113. నస్రానీలు ఏ మార్గమందును లేరని యూదులు చెప్పుదురు. యూదులు ఏ మార్గమందును లేరని నస్రానీలు అందురు. వారందఱు గ్రంథములను పఠించుచునే యున్నారు. వారు పలుకునట్లు మూఢులు కూడ పలికిరి. కావున దేవుఁడు వారు కలహించు దానిఁగూర్చి తీర్పు దినమునందు తీర్పుచెప్పును. 114. దేవుని మసీదులలో అతని నామమును ఉచ్చరించుటకు ఆటంక పఱచి మసీదులను నాశనము చేయుటకు ప్రయత్నించిన వారి కన్న నెవరు ఎక్కువ దుర్మార్గులు? అట్టివారు మసీదులోనికి ప్రవేశించుటకు యోగ్యులుకారు. కాని భయపడుచు ప్రవేశింతురు. వారికి ఇహలోకమందు అగౌరవమును పరలోకమందు ఘోరమైన బాధయును గలదు. 115. తూర్పు పడమరలు దేవునివే. కావున మీరు ఏ వైపునకు ముఖము త్రిప్పిన నచ్చట దేవుని సమ్ముఖమున్నది. నిశ్చయముగా దేవుఁడు అమితముగా ననుగ్రహించువాఁడు, సర్వము దెలిసినవాఁడు. 116. వారు, దేవుఁడు బిడ్డలుగలిగి యున్నాఁడు అని చెప్పుదురు. కాని, అతఁడు పరమ పవిత్రుఁడు. ఆకాశములలోను భూమిలోనునుండు సమస్తము అతనిదే. సర్వము అతనికి లోఁబడియున్నది. 117. ఆతఁడే ఆకాశములకును భూమికిని సృష్టికర్త, ఆతఁడు ఏదైన చేయవలెనన్న దానిని 'అగుము' అని చెప్పఁగానే యది అగును. 118. ఏమియు తెలియనివారు "దేవుఁడు మాతో నెందులకు మాటలాడఁడు? లేక మా యొద్దకు సూచన ఎందులకు రాదు?" అని పలుకుదురు. ఇటులే వీరికి ముందు గడచిన వారు కూడ వీరు చెప్పినటువంటి మాటలే చెప్పియున్నారు. ఈ యందఱి హృదయములు ఒకే విధముగా నున్నవి. నమ్మునట్టి వారి కొఱకు మేము సూచనలు స్పష్టముగాఁ దెలిపియున్నాము. 119. నిశ్చయముగా మేము నీకు సత్యమైన మతము నొసంగి సంతోషవార్త వినిపించువానిగను భయపెట్టువానిగను పంపితిమి. నరక నివాసులను గూర్చి నీవు ప్రశ్నింపఁబడవు.

120. వలన్-తర్-జా-తేన్-కల్-యహూదు-వలన్-నసారా-హత్తా-తత్ తబిత-మిల్లత-హుమ్-ఖుల్-ఇన్న-హుదల్లాహి-హువల్-హుదా-వల-ఇనిత్-తబత్తత-అహ్-వా-అహుమ్-బత్ దల్లజీ-జా-అక-మినల్-ఇల్మి-మాలక-మినల్లాహి-మిన్‌వలీ-యిన్ వలా-నసీర్. 121. అల్-లజీన-ఆతైనా-హుముల్-కితాబ-యత్‌లూనహూ హఖ్ఖ-తిలా-వతిహీ-ఉలా-ఇక-యూమి-నూన-బిహీ-వమన్-యక్-ఫుర్-బిహీ-ఫ-ఉలా-ఇక-హుముల్-ఖాసి-రూన్. 122. యాబనీ-ఇస్రా-ఈలజ్-కురూ-నిత్-మతి-యల్లతీ-అన్-తమ్‌తు-తలై-కుమ్-వఅన్నీ-ఫజ్-జల్ తు-కుమ్-తేలల్-తేలమీన్. 123. వత్తఖూ-మౌమల్-లాతజ్ జీ-నఫ్-సున్ తేన్-నఫ్-సిన్-షై-అన్-వలా-యుఖ్-బలు-మిన్-హా అద్-లున్-వలా-తన్-ఫఉహా-షఫా-అతువ్-వలా-హుమ్-యున్-సరూన్. 124. వఇజిబ్-తలా-ఇబ్-రాహీమ-రబ్బుహూ-బి-కలిమా-తిన్-ఫ-అతమ్మ-హున్న-ఖాల-యిన్నీ-జా-ఇలుక-లిన్నాసి-ఇమా-మా-ఖాల-వమిన్-జుర్రీ-యతీ-ఖాల-లా-యనాలు-తేహ్-దిజ్జా-లిమీన్. 125. వఇజ్-జఅల్-నల్-బైత-మసా-బతల్-లిన్నాసి-వ-అమ్-నన్-వత్ తఖిజూ-మిమ్-మఖామి-ఇబ్-రా-హీమ-ముసల్లా-వ-తహిద్ నా-ఇలా-ఇబ్-రాహీమ-వఇస్మా-ఈల-అన్-తహ్హి రా-బైతియ-లిత్తాఇ-ఫీన వల్ ఆకి-ఫీన-వర్-రుక్కఇస్-సుజూద్. 126. వఇజ్-ఖాల-ఇబ్రా-హీము-రబ్బిజ్-అల్-హాజా-బలదన్-ఆమినన్-వర్-జుఖ్-అహ్ లహూ-మినస్-సమ-రాతి-మన్ ఆమన-మిన్-హుమ్ బిల్లాహి-వల్ యౌమిల్-ఆఖిరి-ఖాల-వమన్-కఫర-ఫ ఉమత్తి ఉహూ-ఖలీ-లన్ సుమ్మ-అజ్-తర్రుహూ-ఇలా-తేజాబ్-బిన్నారి-వ-బీ-సల్-మసీర్.



120. యూదులుగాని నస్రానీలుగాని నీవు వారి మతము ననుసరించు నంతవఱకు వారు నిన్నుఁగూర్చిసంతోషపడరు. దేవుఁడు చూపిన మార్గమే సన్మార్గమని ఓ ముహమ్మదు! చెప్పుము. నీకు జ్ఞానముకలిగిన పిదపను నీవు వారి కోరికల ననుసరించినచో దేవుని (శిక్ష) నుండి నిన్ను రక్షించు స్నేహితుఁడు గాని సహాయుఁడు గాని ఎవఁడును లేఁడు. 121. మేము ఎవరికి గ్రంథము నొసంగితిమో వారు దానిని పఠింపవలసినట్లు పఠించుచున్నారు. అట్టివారే దానిని విశ్వసించువారు. ఎవరు దానిని తిరస్కరింతురో వారే నష్టము పొందువారు. 122. ఓ యిస్రాయీలు సంతతి వారలారా! నేను మీకుఁగావించిన ఉపకారములను సర్వలోకముల వారికంటె మీకిచ్చిన ఘనతను జ్ఞప్తికిఁదెచ్చికొనుఁడు. 123. మీరు పునరుత్థాన దినమునకు భయపడుఁడు. ఆ దినమున ఒకరికొకరు తోడుపడఁజాలరు. వారిబదులు స్వీకరింపఁబడదు. ఎవరి సిఫారసును వారికి లాభము కల్గింపదు. వారికెట్టి సహాయము లభింపదు. 124. ఇబ్రాహీమును ఆతని ప్రభువు అనేక విషయములలో పరీక్షింపఁగా అతఁడు వానిని పూర్తిచేసెను. అపుడు దేవుఁడు జనులందఱికిఁ గాను నిన్ను 'ఇమాము'గాఁ జేయుదును అని చెప్పఁగా నా సంతానములో కూడఁ (ఇమాములను) జేయుమని ఇబ్రాహీము అడిగెను. అపుడు దేవుఁడు నా వాగ్దానము దుర్మార్గులకు చెందదు అని పలికెను. 125. మేము కాబామసీదును జనులు కూడు చోటుగాను శాంతియుతమైన ప్రదేశముగాను చేసితిమి. మీరు ఇబ్రాహీము నిలుచుచోటును నమాజుస్థలముగాఁ జేసికొనుఁడు. ప్రదక్షిణము, ఏతికాఫ్, రుకూ, సజ్దా, చేయువారి కొఱకు నా గృహమును పరిశుద్ధముగా నుంచుఁడని మేము ఇబ్రాహీమునకును ఇస్మాయీలునకును ఆజ్ఞ నిచ్చితిమి. 126. ఇబ్రాహీము "ఓ నా ప్రభువా! ఈ స్థలమును శాంతియుతమైన పురముగాఁజేసి ఇందు నివసించువారిలో దేవునియందును తుది దినమందును విశ్వాసముగల వారికి ఫలముల ఆహారము నొసంగుము" అని చెప్పినపుడు "ఎవ్వరు అవిశ్వాసులగుదురో వారికిఁ గూడ కొంతలాభము అందఁజేసెదను. ఆ పిదప వారిని నరక బాధలోనికి నెట్టుదును. అది చాల చెడ్డ నివాసస్థలము" అని దేవుఁడు పలికెను.

127. వఇజ్-యర్-ఫుఉ-ఇబ్-రా.హీముల్-ఖవాఇద-మినల్-బైతి-వఇస్-మాఈలు-రబ్బనా-తఖబ్బల్-మిన్నా-ఇన్నక-అన్-తస్-సమీఉల్-తలీమ్. 128. రబ్బనా-వజ్-అల్నా-ముస్-లిమైని-లక వ- మిన్-జుర్రీ-యతినా-ఉమ్మతమ్ ముస్-లిమతల్-లక-వఅరినా-మనా-సికనా-వతుబ్-తలైనా-ఇన్నక-అన్-తత్-తవ్వా-బుర్-రహీమ్. 129. రబ్బనా-వబ్-తస్-ఫీహిమ్-రసూలమ్-మిన్-హుమ్-యత్-లూ-తలై-హిమ్-ఆయాతిక-వ-యు-అల్లిము-హుముల్-కి తాబ-వల్‌హిక్-మత-వ-యుజక్కీ-హిమ్-ఇన్నక-అన్‌తల్ తజీజుల్ - హకీమ్. 130. వ-మన్-యర్-గబు-తమ్-మిల్లతి-ఇబ్-రాహీమ-ఇల్లా-మన్-సఫిహ-నఫ్-సహూ-వల-ఖదిస్-తఫై-నాహు-ఫిద్-దున్ యా-వ-ఇన్నహూ-ఫిల్-అఖి-రతి-లమినస్-సాలి-హీన్. 131. ఇజ్ఖాల-లహూ. రబ్బుహూ-అస్-లిమ్-ఖాల-అస్-లమ్తు-లి-రబ్బిల్ తలమీన్. 132. వ-వస్సా బిహా-ఇబ్-రాహీము-బనీహి-వ-యత్-ఖూబు-యా-బనియ్యి-ఇన్నల్లా-హస్-తఫా-లకుముద్-దీన-ఫలా-తమూ-తున్న-ఇల్లా-వఅన్-తుమ్-ముస్-లిమూన్. 133. అమ్-కున్-తుమ్-షుహ-దాఅ-ఇజ్ హజర-యత్-ఖూబల్-మౌతు-ఇజ్-ఖాల-లి-బనీహి మా-తత్-బుదూన-మిమ్-బత్-దీ-ఖాలూ-నత్-బుదు-ఇలా-హక వ-ఇలాహ-ఆబా-ఇక-ఇబ్-రాహీమ-వఇస్-మా-ఈల-వ-ఇస్-హాఖ-ఇలా-హన్-వాహిదన్-వనహ్‌ను-లహూ-ముస్-లిమూన్. 134. తిల్క-ఉమ్మ-తున్-ఖద్-ఖలత్-లహా-మా-కసబత్-వ-లకుమ్-మా-కసబ్-తుమ్-వలా-తుస్-అలూన-అమ్మా-కానూ-యత్-మలూన్.



127. ఇబ్రాహీమును ఇస్మాయీలును కాబామసీదు పునాదుల నెత్తుచు 'ఓ మా ప్రభువా!' మా 'పనిని' అంగీకరింపుము. నిశ్చయముగా నీవు వినువాఁడవు. సర్వము దెలిసిన వాఁడవు. 128. ఓ మా ప్రభువా! మమ్ము నీ విధేయులను గాఁజేయుము. మఱియు మా సంతానములో నొకసంఘమును నీకు విధేయులుగా నుండునట్లు చేయుము. కాబాయాత్రాధర్మములను మాకుఁదెలుపుము. మఱి మమ్ములను క్షమింపుము. నిశ్చయముగా నీవే క్షమాపణ అంగీకరించువాఁడవు దయాళువు. 129. ఓ మాప్రభువా! వీరిలోనుండియే నీ వాక్యములను వీరికై పఠించు నతఁడును వీరికి గ్రంథమును రహస్యము (సూక్ష్మములైన మతవిషయము)ల నేర్పునతఁడును వీరిని పరిశుద్ధులుగాఁజేయునతఁడును అగు ఒక ప్రవక్తను పంపుము. నిశ్చయముగా నీవే సర్వశక్తుడవు యుక్తి శాలివి" అని వేడిరి. 130. ఎవఁడు తనను అవివేకిగాఁజేసికొనునో వాఁడు దప్పనితరు లెవ్వరు ఇబ్రాహీముయొక్క మతమును వదలఁగలరు? నిశ్చయముగా మేము ఆతనిని ఇహలోకమున నెన్నుకొంటిమి. 131. అతఁడు పరలోకమునందు సత్పవర్తకులలోఁజేరినయాతఁడు. దేవుఁడు అతనితో నీవు విధేయత గలిగి యుండుమని చెప్పినపుడు నేను సర్వలోక ప్రభువునకు విధేయుడను అయితినని అతఁడు పలికెను. 132. ఈ విషయములనే ఇబ్రాహీము తన పుత్రులకు బోధించెను. యాఖూబుకూడను తన పుత్రులతో ఓ నా కుమారులారా! దేవుఁడు మీకొఱకు ఈ మతమును ఏర్పఱచెను. కావున మీరు ముసల్మానులు కాకుండ చావకుఁడు అని బోధించెను. 133. ఏమి యాఖూబునకు మరణము సమీపించినపుడు తన పుత్రులతో "నా తరువాత మీరు ఎవనిని పూజింతురు" అని అడుగఁగా వారు"నీ ప్రభువును నీతండ్రు (పెద్ద) లగు ఇబ్రాహీము ఇస్మాయీలు ఇస్‌హాఖుల యొక్క ప్రభువును అగు ఒక్క దేవునిని పూజింతుము. ఆతనికే విధేయులమైయుందుము" అని పలికి నపుడు మీరుంటిరా? 134. ఈ సంఘము గడచిపోయినది. వారు చేసినది వారి కొఱకే. మీరు చేసినది మీకొఱకే. వారు చేయుచున్న దానిఁగూర్చి మీరు ప్రశ్నింపఁబడరు.

135. వఖాలూ-కూనూ-హూదన్-ఔ నసారా-తహ్-తదూ-ఖుల్-బల్-మిల్లత-ఇబ్-రాహీమ-హనీ-ఫన్-వమా-కాన-మినల్-ముష్-రికీన్, 136. ఖూలూ - ఆమన్నా బిల్లాహి-వమా-ఉన్-జిల-ఇలైనా-వమా-ఉన్-జిల ఇలా-ఇబ్-రాహీమ-వఇస్-మాఈల-వఇస్-హాఖ-వయత్-ఖూబ-వల్-అస్-బాతే-వమా-ఊతియ-మూసా వ ఈసా-వమా-ఊతియన్ నబీ-యూన-మిర్-రబ్బిహిమ్-లా ను-ఫర్రిఖు-బైన-అహ-దిమ్-మిన్ హుమ్-వ-న హ్నను-లహూ-ముస్-లిమూన్. 137. ఫఇన్-ఆమనూ-బి-మిస్లి-మా-ఆమన్-తుమ్ బిహీ-ఫఖ-దిహ్-తదౌ-వఇన్‌తవల్లౌ-ఫఇన్నమా-హుమ్ ఫీ-షిఖా-ఖిన్-ఫస-యక్-ఫీక-హుముల్లా-హు-వ-హువస్ సమీ-ఉల్-అలీమ్. 138. సిబ్ - గతల్లాహి-వమన్-అహ్-సను-మినల్లాహి-సిబ్-గతన్-వ-నహ్ను-లహూ-ఆబిదూన్. 139. ఖుల్-అతు-హాజ్జూ-నన-ఫిల్లాహి-వహువ- రబ్బునా-వరబ్బు-కుమ్-వలనా-అత్-మాలునా-వ-లకుమ్-అత్-మా-లుకుమ్-వ-నహ్ను లహూ-ముఖ్-లిసూన్. 140. అమ్-తఖూలూన-ఇన్న-ఇబ్-రాహీమ-వఇస్-మా-ఈల-వఇస్-హాఖ-వయత్-ఖూబ-వల్-అస్-బాతే-కానూ-హూదన్-ఔ-నసారా-ఖుల్-అ-అన్-తుమ్-అత్-లము-అమిల్లాహు వమన్-అజ్-లము-మిమ్మన్-కతమ-షహా-తదన్-ఇన్-దహూ మినల్లాహి-వ-మల్లాహు-బి-గాఫిలిన్-అమ్మా-తత్-మలూన్. 141. తిల్క-ఉమ్మతున్-ఖద్-ఖలత్ లహా-మా-కసబత్-వ-లకుమ్-మా-కసబ్-తుమ్-వలా-తుస్-అలూన-అమ్మా-కానూ-యత్-మలూన్.



135. మీరు యూదులో లేక నస్రానీలోకండు. మీరు సన్మార్గము పొందుదురు అని వారు చెప్పుదురు. అట్లుకానేరదు. మేము ఇబ్రాహీము యొక్క స్థిరమైన మతమును అనుసరింతుము. ఆయన విగ్రహారాధకులలో చేరిన యాతఁడు కాఁడు అని ఓ ముహమ్మదు! చెప్పుము. 136. మేము దేవునిని మాకు నొసంగబఁడిన దానిని ఇబ్రాహీమునకును ఇస్మాయీలునకును ఇస్ హాఖునకును యాఖూబునకును అతని కుమారులకును మూసాకును ఈసాకును ఇతర ప్రవక్తలకును వారి ప్రభువునుండి ఒసంగఁబడిన దానిని విశ్వసించితిమి. వారిలో నెవరి మధ్యను భేదము పాటింపము. మేము దేవునకే విధేయులము అని పలుకుఁడు. 137. వారు కూడా మీరు విశ్వసించినట్లు విశ్వసించినచో సన్మార్గము పొందిన వారగుదురు. వారు తిరిగిపోయినచో విరోధము వహించినవారు. కావున వారి నుండి రక్షించుటకు నీకు దేవుఁడు చాలును. ఆతఁడే వినువాఁడు, సర్వము తెలిసినవాఁడును. 138. మేము దేవుని (మత) రంగును స్వీకరించితిమి. దేవుని (మత) రంగు కన్న నెవరిరంగు శ్రేష్ఠమైనది! మేము ఆతనినే పూజించు వారలము. (అని ఓ ముసల్మానులారా! పలుకుఁడు). 139. ఏమి మీరు మాతో దేవుని విషయమున వాదించుచున్నారా! ఆతఁడు మాకును ప్రభువు. మీకును ప్రభువు మాకర్మములు మాకును, మీ కర్మములు మీకును. మేము దేవుని వారలము మాత్రమే అని ఓ ముహమ్మదు! పలుకుము. 140. ఏమి మీరు, ఇబ్రాహీమును ఇస్మాయీలును ఇస్‌హాఖును యాఖూబును అతని పుత్రులును యూదులుగా లేక నస్రానీలుగా నుండిరి అని పలుకుచున్నారా? మీరు ఎక్కువ తెలిసినవారా? లేక దేవుఁడా? దేవుని వద్దనుండి రుజువు అయిన సాక్ష్యమును దాఁచిన వానికన్న ఎక్కువ దుర్మార్గుఁడెవఁడు? మీరు చేయు దానిఁగూర్చి దేవుఁడు ఆజాగ్రత్తగలేఁడు. 141. ఆ జనులు గడచిపోయిరి.వారు చేసినది వారి కొఱకే, మీరు చేసినది మీకొఱకే, వారు చేయుచున్న దానిఁగూర్చి మీరు ప్రశ్నింపఁబడరు.

142. స-యఖో-లుస్-సుఫ-హా'ఉ-మినన్-నాసి-మా-వల్లా-హుమ్-తన్-ఖిబ్-లతిహి ముల్-లతీ-కానూ-అలైహా-ఖుల్-లిల్లాహిల్-మష్-రిఖు వల్-మగ్-రిబు-యహ్దీ-మన్-యషాఉ-ఇలా-సిరా-తిమ్-ముస్తఖీమ్.143. వ-క-జాలిక-జ-అల్నాకుమ్ ఉమ్మతన్-వసతల్-లితకూనూ-షహ-దాఅ-అలన్నాసి-వయకూ-నర్ రసూలు-అలైకుమ్ షహీదన్-వమా-జఅల్-నల్ ఖిబ్-లతల్-లతీ-కున్త-తలైహా-ఇల్లా-లినత్-లమ-మన్-యత్-తబి-ఉర్ రసూల-మిమ్మన్-యన్-ఖలిబు-అలా-అఖిబై-హి-వఇన్ కానత్-లకబీ-రతన్-ఇల్లా-తలల్లజీన-హదల్లాహు-వమా-కానల్లాహు-లియుజీత-ఈమా-నకుమ్ ఇన్నల్లా-హ-బిన్నాసి-లర-ఊఫుర్-రహీమ్. 144. ఖద్-నరా-త-ఖల్లుబ-వజ్-హిక ఫిస్-సమాఇ-ఫల-నువల్లి-యన్నక-ఖిబ్-లతన్-తర్ జాహా-ఫవల్లి-వజ్-హక-షత్-రల్-మస్-జిదిల్-హరామి-వహైసు మాకున్తుమ్-ఫవల్లూ-వుజూ-హకుమ్-షత్రహూ-వ-ఇన్నల్ల-జీన-ఊతుల్-కితాబ-లయత్-లమూన-అన్నహుల్-హఖ్ఖు-మిర్-రుబ్బి హిమ్-వ-మల్లాహు-బిగా-ఫిలిన్-అమ్మా-యత్-మలూన్. 145. వల-ఇన్-అతై-తల్ల-జీన ఊతుల్-కితాబ-బి-కుల్లి-ఆయ-తిన్-మా-తబి-ఊ-ఖిబ్-లతక-వమా-అన్త-బితా-బిఇన్-ఖిబ్-లత-హుమ్. వమా బత్-జుహుమ్-బితా-బిఇన్-ఖిబ్-లత-బత్-జిన్-వల-ఇనిత్-త బత్ త-అహ్వా-అహుమ్-మిమ్-బత్-ది-మాజా-అక-మినల్-ఇల్మి-ఇన్నక-ఇజల్-లమిన జ్-జాలిమీన్. 146. అల్ల జీన-ఆతై-నాహు-ముల్-కితాబ యత్ రిఫూ-నహూ-కమా-యత్ రిఫూన-అబ్నా-అహుమ్-వ-ఇన్న-ఫరీఖమ్-మిన్-హుమ్-లయక్-తుమూనల్-హఖ్ఖ-వహుమ్-యత్-లమూన్.



142. ఇఁకమీఁద మూఢజనులు ముందున్న తమ ఖిబ్లా నుండి ముసల్మానులను ఏదిమరలించెనని చెప్పుదురు. తూర్పు పడమర దిక్కులు దేవునివే. ఆతఁడు తాను కోరినవారికి సన్మార్గము చూపును అని ఓ ముహమ్మదు! పలుకుము. 143. ఇటులే మీరు జనులకు సాక్షులగుటకును ప్రవక్త మీకు సాక్షిగానుండుటకును మిమ్ములమధ్య సంఘముగాఁ జేసితిమి. ఎవరు ప్రవక్తను అనుసరింతురో ఎవరు. అనుసరింపక తిరిగిపోవుదురో అనునది పరీక్షించుటకు నీవు అనుసరించుచుండిన ఖిబ్లాను మార్చితిమి. నిశ్చయముగా నిది భారమైనది. కాని దేవుఁడు సన్మార్గము చూపిన వారికిది భారముకాలేదు. దేవుఁడు మీ విశ్వాసమును వృథా పఱచునట్టి వాఁడుకాఁడు. నిశ్చయముగా దేవుఁడు జనులపై కనికరముగల వాఁడు, అనుగ్రహము గలవాఁడు. 144. నిశ్చయముగా మాటిమాటికి ఆకాశమువైపున నీవు ముఖమునెత్తుటను మేము చూచుచున్నాము. కావున నీవు సంతసము నొందునట్టి ఖిబ్లావైపునకు నిన్ను త్రిప్పుదుము. నీవు మస్జిదె హరాము దిక్కునకు నీముఖము త్రిప్పుము. మీరెచ్చటనుండినను దానివైపునకే మీ ముఖములను త్రిప్పుఁడు. గ్రంథములుగలవారు అది తమ దేవుని వద్దనుండి వచ్చిన సత్యము అని యెఱుంగుదురు. దేవుఁడు వారు చేయు కర్మలను గూర్చి అజాగ్రత్తగ లేఁడు. 145. నీవు సకలసూచనలను గ్రంథముగలవారి యొద్దకుఁ దెచ్చిచూపినను నీ ఖిబ్లానువారు అనుసరింపరు. నీవును వారి ఖిబ్లాను అనుసరింపఁజాలవు. మఱియు వారిలో నొకరినొకరు అనుసరింపరు. నీకు జ్ఞానమువచ్చిన పిదపను నీవు వారికోరికలను అనుసరించినచో నిశ్చయముగా నీవును అన్యాయము చేయు వారిలో చేరిన వాడవగుదువు. 146.మేమెవరికి గ్రంథము నొసంగితిమో వారు తమపుత్రుల నెట్లు గుర్తింతురో అట్లు ఆయనను గుర్తించుచున్నారు. నిశ్చయముగా వారిలో కొందఱు దెలిసియు సత్యమును దాఁచుచున్నారు.

147. అల్-హఖ్ ఖు-మిర్-రబ్బిక-ఫలా-తకూనన్న మినల్ ముమ్-తరీన్. 148. వలి-కుల్లిన్-విజ్-హతున్-హువ-మువల్లీహా-ఫస్-తబి-ఖుల్-ఖైరాతి-ఐన-మా-తకూనూ-యాతి-బికుముల్లాహు-జమీ-అన్-ఇన్నల్లాహ-అలా-కుల్లి-షైఇన్-ఖదీర్. 149. వమిన్-హై-సు-ఖరజ్త-ఫవల్లి-వజ్-హక-షత్-రల్-మస్ జిదిల్-హరామి-వ-ఇన్నహూ-లల్-హఖ్ ఖుమిర్-రబ్బిక-వ-మల్లాహు-బిగా-ఫిలిన్-అమ్మా-తత్ మలూన్ 150 వమిన్ హైసు-ఖరజ్త-వవల్లి వజ్హక-షత్రల్-మస్-జిదిల్-హరామి-వ-హైసు-మాకున్తుమ్-ఫవల్లూ-వుజూహకుమ్-షత్రహూలి-అల్లా-యకూన-లిన్నాసి-అలై కుమ్-హుజ్జతున్-ఇల్-లల్ల జీన-జలమూ-మిన్ హుమ్-ఫలా-తఖ్-షూహుమ్-వఖ్ షౌనీ-వలి-ఉతిమ్మ-నిత్మతీ-అలైకుమ్-వల-అల్లకుమ్-తహ్-తదూన్. 151. కమా-అర్-సల్నా-ఫీకుమ్-రసూలమ్-మిన్-కుమ్-యత్-లూ-అలైకుమ్-ఆయాతినా-వ-యుజక్కీకుమ్-వయుఅల్లి-ముకుముల్-కితాబ-వల్-హిక్మత-వ-యు-అల్లి-ముకుమ్-మాలమ్తకూనూ-తత్లమూన్. 152. ఫజ్-కురూనీ-అజ్కుర్-కుమ్-వష్కురూ-లీ-వలా-తక్-ఫురూన్. 153. యా-అయ్యు హల్లజీన-ఆమనుస్-తఈనూ-బిస్-సబ్ రి-వస్-సేలాతి-ఇన్నల్లాహ-మతస్-సాబిరీన్. 154. వలా-తఖూలూ-లిమన్-యుఖ్తలు-ఫీసబీ-లిల్లాహి-అమ్-వాతున్-బల్-అహ్-యా-ఉన్-వలాకిల్-లాతష్-ఉరూన్. 155. వల-నబ్-లు-వన్న-కుమ్-బిషైఇమ్-మినల్-ఖౌఫి-వల్-జూఇ-వనఖ్సమ్-మినల్-అమ్వాలి-వల్-అన్-ఫుసి-వస్-సమరాతి-వబష్-షిరిస్-సాబిరీన్. 156. అల్లజీన-ఇజా-అసాబత్-హుమ్-ముసీబతున్-ఖాలూ-ఇన్నా-లిల్లాహి-వ-ఇన్నా-ఇలైహి-రాజి-ఊన్.



147. నీ ప్రభువు సెలవిచ్చునదియే సత్యము. కావున నీవు సందేహించు వర్గములో చేరకుము. 148. ప్రతివారికి నొకదిక్కున్నది. వారు దానివైపునకు ముఖము త్రిప్పుదురు. కావున మీరు సత్కార్యములలో మించి పొండు. మీరెచ్చటనుండినను దేవుఁడు మిమ్ములను చేర్చును. నిశ్చయముగా దేవుఁడు సర్వముపై శక్తి గలవాఁడు. 149. నీవు ఎచ్చటనుండి బయలుదేఱినను నీ ముఖము మస్జిదె హరాము దిక్కునకు త్రిప్పుము. నిశ్చయముగా ఇది నీ ప్రభువునుండి వచ్చిన సత్యము. దేవుఁడు మీరు చేయు కర్మలఁగూర్చి అజాగ్రత్తగా లేఁడు. 150. మీరు ఎచ్చటనుండి బయలు దేఱినను మస్జిదె హరామ్ దిక్కున ముఖముత్రిప్పుఁడు. మీతో జనులు వాదులాడకుండుటకై మీరెచ్చట నుండినను దానివైపునకే ముఖము త్రిప్పుఁడు. కాని వారిలోని అన్యాయవాదులకు జంకకుఁడు. నాయందు భయభక్తులుగలిగియుండుఁడు. మీ యెడ నాయనుగ్రహము పూర్తి చేయుటకును మీరు సన్మార్గము పొందుటకును ఖిబ్లా నియమించితిమి. 151. ఎట్లు మీలోనుండి మా సూచన (వాక్యము)లు మీ యెదుట చదువునట్టియు మిమ్ములను పవిత్రులఁగాఁజేయునట్టియు మీకుఁదెలియని వానిని నేర్పునట్టియు మీకు గ్రంథమును దాని రహస్యములను నేర్పునట్టియు మీకుఁదెలియని వానిని నేర్పునట్టియు ఒక ప్రవక్తను మీయొద్దకుఁబంపితిమో అటులే మా యనుగ్రహము పూర్తిచేసితిమి. 152. కావున మీరునన్ను స్మరింపుఁడు. నేను మిమ్ము జ్ఞప్తిచేయుదును. కృతజ్ఞత చెల్లింపుఁడు. కృతఘ్నులు కాకుండుఁడు. 153. ఓ విశ్వసించిన వారలారా! ఓర్పుతోను నమాజుతోను సహాయముకోరుఁడు. నిశ్చయముగా దేవుఁడు ఓర్పుగలవారితో నున్నాఁడు. 154. దేవునిమార్గమందు చంపఁబడినవారిని మృతులని చెప్పకుఁడు. వారు సజీవులుగా నున్నారు. కాని మీరు (దానిని) గ్రహింపఁజాలరు. 155. నిశ్చయముగా కొద్ది భయముతోను ఆఁకటితోను ధన ప్రాణఫలనష్టములతోను మిమ్ము పరీక్షింతుము. 156. ఆపదకలుగునపుడు మేము దేవుని వారలమే. తుదకు ఆతని యొద్దకే పోవువారలమే అని చెప్పుచు సహించునట్టి వారికి సంతోషవార్త వినిపింపుము.

4 157. ఉలా-ఇక-తలై-హిమ్-సలవా-తుమ్-మిర్-రబ్బిహిమ్-వరహ్మతున్-వ-ఉలా-ఇక-హుముల్-ముహ్-తదూన్. 158. ఇన్నస్-సఫా-వల్-మర్-వత-మిన్-షఆ-ఇరిల్లాహి-ఫమన్-హజ్జల్ బైత-అవిత్-తమర-ఫలా-జునాహ-తలైహి-అన్-యత్-తవ్వఫ-బిహిమా-వమన్-తతవ్వఅ-ఖైరన్-ఫ-ఇన్నల్లాహ-షాకిరున్-అలీమ్. 159. ఇన్నల్ల-జీన-యక్-తు-మూన-మా-అన్-జెల్నా-మినల్-బయ్యినాతి వల్-హుదా-మిమ్-బత్తీది-మా-బయ్యన్నాహు-లిన్నాసి-ఫిల్-కితాబి-ఉలా-ఇక-యల్-తేను-హుముల్-లాహూ-వయల్-తేను-హుముల్-లాఇనూన్. 160. ఇల్లల్లజీన-తాబూ-వ-అస్-లహూ-వ-బయ్యనూ-ఫ-ఉలా-ఇక-అతూబు-తలైహిమ్-వ-అనత్-తవ్వాబుర్-రహీమ్. 161. ఇన్నల్ల-జీన-కఫరూ-వమాతూ-వహుమ్-కుప్పారున్-ఉలా-ఇక-తలైహిమ్-లత్-నతుల్లాహి-వల్-మలా-ఇకతి-వన్నాసి-అజ్ మఈన్, 162. ఖాలి-దీన-ఫీహా-లాయు-ఖఫ్-ఫపు-తన్-హుముల్-తజ్ఔబు-వలాహుమ్-యున్-జరూన్. 163. వ-ఇలా హుకుమ్-ఇలాహున్-వాహిదున్-లా-ఇలా-హ-ఇల్లా-హువర్-రహ్మా-నుర్-రహీమ్. 164. ఇన్న-ఫీఖల్-ఖీస్-సమా-వాతి-వల్-అర్జి వఖ్-తిలాఫిల్-లైలి-వన్-నహారి-వల్-ఫుల్-కిల్లతీ-తజ్రీ-ఫిల్-బహ్రి బిమా-యన్-ఫ-ఉన్నాస-వమా-అన్-జెలల్లాహు-మినస్-సమాఇ-మిమ్-మాఇన్-ఫ-అహ్యా-బిహిల్-అర్జ-బఅద-మౌతిహా-వ-బస్స-ఫీహా-మిన్-కుల్లి-దాబ్బతిన్-వతస్-రీఫిర్-రియాహి వ-స్సహాబిల్-ముసఖ్-ఖరి-బైనస్ - సమాఇ-వల్-అర్ జి-ల-ఆయాతిల్-లిఖౌమిన్ - యత్-ఖీలూన్.



157. ఇట్టివారికి వారి ప్రభువునుండి అనుగ్రహమును దయయునున్నవి. వారే సన్మార్గమును పొందినవారు. 158. నిశ్చయముగా సఫా, మర్వాల యందు దేవుని సూచనలున్నవి. కావున ఎవరు కాబామసీదు యాత్ర చేయుదురో లేక ఉమ్రాచేయుదురో వారు ఈ రెంటిమధ్య ప్రదక్షిణించినచో వారికెట్టి దోషము లేదు. మఱెవఁడు తన సంతోషముతో సత్కార్యము చేయునో దేవుఁడు వాని ఫలితము నొసంగువాఁడు సర్వజ్ఞుఁడు. 159. నిశ్చయముగా నెవరు, మేము పంపిన స్పష్టమైన సూచనలను ధర్మములను, ప్రజలకొఱకు గ్రంథములో స్పష్టపఱచిన పిదపను, దాఁచుచుందురో వారిని దేవుఁడు శపించును. అందఱును శపించుచున్నారు. 160. కాని ఎవరు క్షమాపణ వేఁడి తమ కర్మలను దిద్దుకొని సత్యమును వెల్లడించిరో నేను వారిని క్షమించు చున్నాను. నేను క్షమించువాఁడను, దయగలవాఁడను. 161. నిశ్చయముగా నెవరు అవిశ్వాసులై ఆ యవిశ్వాసములోనే మృతినొందిరో వారిపై దేవునియొక్కయు దేవదూతల యొక్కయు సర్వమానవుల యొక్కయు శాపమున్నది. 162. వారు ఆ శాపమునను భవించుచు చిరకాలముందురు. వారికి నరక బాధ తగ్గింపబడదు. మఱియు వారికి వ్యవధి లభింపదు. 163. మీ పూజ్యుఁడగు దేవుఁడు ఒక్కఁడే, ఆతడు దప్ప వేఱు దేవుఁడు లేఁడు. ఆతఁడు అమితదయగలవాఁడు. ప్రేమించువాఁడు. 164. నిశ్చయముగా ఆకాశమును భూమిని సృష్టించుటయందును రేయింబవళ్లు మాఱుటయందును, ప్రజలకు నుపయోగకరములైన వానిని దీసికొనిపోవు ఓడలయందును, దేవుఁడు ఆకాశము నుండి నీరు కురియించి నిర్జీవమైన భూమికి దానిచే ప్రాణముపోసి యందు సర్వజంతువులను వ్యాపింపజేయుటయందును, వాయువుల మార్పునందును, ఆకాశము భూమి మధ్య దేవునికి అధీనమైయుండు మేఘములయందును బుద్ధిమంతులకు సూచనలున్నవి.

165. వమినన్-నాసి-మన్యత్తఖిజు-మిన్-దూనిల్లాహి-అన్దాదన్-యుహిబ్బూ-నహుమ్-కహుబ్బిల్లాహి-వల్లజీన - ఆమనూ- అషద్దు-హుబ్బల్-లిల్లాహి - వలౌ యరల్ల జీన - జలమూ - ఇజ్ - యరౌనల్ తజాబ - అన్నల్ ఖువ్వత - లిల్లాహి-జమీతన్-వ అన్నల్లాహ-షదీదుల్-తజాబ్. 166. ఇజ్-తబర్ర-అల్ల జీ నత్-తుబిఊ - మినల్ - లజీ -నత్ తబఊ - వరఅ-వుల్ తజాబ - వతఖత్త - తత్ - బిహిముల్ - అస్బాబ్. 167. వఖా - లల్లజీ - నత్తబఊ-లౌ అన్న-లనా - కర్ర-తన్-ఫనత - బర్రఅ - మిన్హుమ్ - కమా. తబర్రఊ - మిన్నా - కజాలిక యురీ - హిముల్లాహు-అత్-మాలహుమ్-హసరాతిన్ - అలైహిమ్ - వమాహుమ్ - బిఖారిజీన - మినన్ -నార్. 168. యా-అయ్యు-హన్నాసు-కులూ-మిమ్మా-ఫిల్-అర్జి హలా-లన్ తయ్యి-బన్-వలా-తత్-తబిఊ-ఖుతువా-తిష్-షైతాని-ఇన్న హూ-లకుమ్-అదువ్వుమ్-ముబీన్. 169. ఇన్నమా-యా-మురు-కుమ్-బిస్-సూఇ-వల్-ఫహ్-షాఇ-వ-అన్-తఖూలూ అలల్లాహి-మాలా-తత్-లమూన్. 170. వ-ఇజా-ఖీల-లహు-ముత్-తబిఊ-మా-అన్-జలల్లాహు-ఖాలూ-బల్-నత్-తబిఉ-మా-అల్-ఫైనా-తలైహి-ఆబా-అనా-అవ-లౌ-కాన-ఆబా-ఉహుమ్-లాయత్-ఖిలూన-షైఅన్-వలాయహ్-త-దూన్. 171. వ-మసలుల్-లజీన-క ఫరూ-కమస-లిల్-లజీ-యన్-ఇఖు-బిమా-లాయస్-మఉ-ఇల్లా-దుఆ-అన్-వనిదా-అన్-నేమ్మూమ్-బుక్-మున్-ఉమ్మయున్-ఫహుమ్-లాయత్-ఖిలూన్. 172. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-కులూ-మిన్-తయ్యి-బాతి-మా-రజఖ్నా-కుమ్-వష్-కురూ-లిల్లాహి -ఇన్ - కున్తుమ్-ఇయ్యాహు - తత్- బుదూన్.



165. ప్రజలలోని కొందఱు దేవునికి సాటిగ దైవములను కల్పించుచు దేవుని ప్రేమించునట్లు వానిని ప్రేమించుచున్నారు. విశ్వాసులకు దేవునియందే అధిక ప్రేమయున్నది. దుర్మార్గులు నరక బాధ పొందునపుడు సర్వశక్తి దేవునికే యున్నదనియు దేవుని శిక్ష చాల కఠినమైనదనియు తెలిసికొనినచో అట్లు సాటి కల్పింపరు. 166. అపుడు ఆ నాయకులు తమ్ము అనుసరించిన వారినిఁ గూర్చి అసహ్యపడుదురు. మఱియు నరక బాధను చూతురు. వారి సర్వ సంబంధములు తెగిపోవును. 167. అపుడు అనుచరులు మాకు తిరిగి ఇహలోకమునకుపోవుట లభించినచో మేము కూడ వారెట్లు మమ్ముఁగూర్చి అసహ్యపడిరో అటులే వారినిఁగూర్చి మేము అసహ్యపడుదుము. దేవుఁడు ఇట్లు వారి కర్మలను వారికి పశ్చాత్తాప కరములుగాఁజూపును. వారు నరకాగ్ని నుండి ఎప్పటికిని వెలుపలికి రాఁజాలరు. 168. ఓ జనులారా! భూమిలోని వస్తువులలో శాస్త్ర సమ్మతములై పవిత్రములైన వానిని భుజింపుఁడు, సైతాను పాదములననుసరింపకుఁడు. 169. నిశ్చయముగా వాఁడు మీకు స్పష్టమైన శత్రువు. వాఁడు దుష్కార్యములను అసహ్యములను చేయుటకును మీకుఁదెలియని అసత్యములను దేవునిపై మోపుటకును మిమ్ము ఆజ్ఞాపించును. 170. వారితో "దేవుఁడు పంపినదాని ననుసరింపుఁడు" అని చెప్పినచో "అట్లు ఎన్నఁటికిని కాదు. మేము మా తాత ముత్తాతలుండిన మార్గము ననుసరింతుము" అని చెప్పుదురు. వారి తాతముత్తాతలకు కొంచెమైన జ్ఞానము లేకున్నను వారికి సన్మార్గము తెలియకున్నను (అట్లు అనుసరింతురు) 171. అవిశ్వాసుల పోలిక, పిలుపును తప్ప మఱెద్దియు వినని దానిని పిలుచునట్టి వానివలెనున్నది. వారు చెవిటివారు, మూఁగవారు, గ్రుడ్డివారు, కావున గ్రహింపరు. 172. ఓ విశ్వాసులారా! మేమొసంగిన పవిత్రవస్తువులను భుజింపుఁడు. మీరు దేవుని భక్తులయినచో ఆతనికి కృతజ్ఞత చూపుఁడు.

173. ఇన్నమా-హర్రమ-తలై-కుముల్-వై-తత-వద్దమ-వ-లహమల్-ఖిన్-జీరి-వమా ఉహిల్ల-బిహీ-లిగై-రిల్లాహి-ఫ-మనిజ్-తుర్ర-గైర-బాగిన్-వలా-తదిన్-ఫలాఇస్మ-తలైహి- ఇన్నల్లాహ-గపూరుర్-రహీమ్. 174. ఇన్నల్ల-జీన-యక్-తుమూన-మా-అన్-జెలల్లాహు-మినల్-కితాబి-వయష్-తరూన బిహీ-సమనన్-ఖలీలన్-ఉలా-ఇక-మా-యాకులూన-ఫీ-బుతూ-నిహిమ్-ఇల్లన్నార-వలా-యుకల్లిము-హుముల్లాహు-యౌమల్-ఖీయామతి-వలా-యుజక్కీ-హిమ్-వ-లహుమ్-తజాబున్-అలీమ్. 175. ఉలా-ఇకల్ల-జీనష్-తర ఉజ్-జలా-లత-బిల్-హుదా-వల్-తజాబ-బిల్-మగ్-ఫిరతి-ఫమా-అస్-బరహుమ్-అలన్-నార్. 176. జాలిక-బి-అన్న-ల్లాహ-నజ్-జలల్-కితాబ-బిల్-హఖ్-ఖి-వ-ఇన్నల్లజీ-నఖ్-తలపూ-ఫిల్-కితాబి-లఫీ-షిఖా-ఖిమ్-బ ఈద్. 177. లైసల్-బిర్-అన్-తువల్లూ-వుజూ-హకుమ్-ఖిబలల్-మష్-రిఖి-వల్ మగ్-రిబి. వలా-కిన్నల్-బిర్-మన్-ఆమన-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖిరి-వల్-మలా-ఇకతి-వల్ కితాబి-వన్-నబీ ఈన-వ-ఆతల్ మాల-అలా-హుబ్బిహీ-జీవిల్ ఖుర్-బా-వల్-యతామా-వల్-మసాకీన-వబ్-నస్-సబీలి-వస్-సాఇలీన-వ-ఫిర్-రిఖాబ-వఅఖామస్-సలాత-వఆ-తజ్-జకాత-వల్-మూపూన-బిఅహ్ది హిమ్-ఇజా తేహదూ-వస్-సాబిరీన-ఫిల్-బాసాఇ-వజ్-జర్రాఇ'వహీ-నల్-బాస్. ఉలా-ఇకల్లజీన-సదఖూ-వ-ఉలా-ఇక-హుముల్-ముత్తఖూన్.



173. ఆతఁడు మీకొఱకు, చచ్చిన జంతువులను రక్తమును పందిమాంసమును దేవునిదప్ప నితరులపేరుతో పిలువఁబడిన జంతువును నిషేధించియున్నాఁడు. మఱెవఁడు పాపము చేయక అతిక్రమింపక సహింపరాని స్థితిలోనున్నాఁడో వానికెట్టి పాపములేదు. నిశ్చయముగ దేవుఁడు క్షమించువాఁడు, ప్రేమగలవాఁడు. 174. నిశ్చయముగ నెవరు దేవుఁడు పంపిన గ్రంథమును దాఁచుచు దానికి బదులుగ కొంత వెల పుచ్చుకొనుచున్నారో వారు తమ పొట్టలలో అగ్నినిమాత్రము నింపుచున్నారు. దేవుఁడు వారితో తీర్పుదినమున మాటలాడఁడు. వారిని పవిత్రులుగాఁ జేయఁడు. వారికి దుఃఖకరమైన బాధగలదు. 175. వారే సన్మార్గమునకు బదులుగ దుర్మార్గమును, మోక్షమునకు బదులుగ నరకబాధను కొనినవారు. వారికి నరకమునందు ఎంత సహనముగలదో! 176. ఇది దేవుఁడు సత్యమైన గ్రంథము పంపినందువలనఁ గలిగెను. గ్రంథములో అభిప్రాయభేదము పొందినవారు చాలదూరమైన ద్వేషములో నున్నారు. 177. మీరు మీ ముఖములను తూర్పు లేక పడమర వైపునకు త్రిప్పుటయే సత్కార్యము కాదు. కాని ఎవరు దేవునియందును తుది దినమందును దేవదూతలయందును దేవుని గ్రంథములందును ప్రవక్తలయందును, విశ్వాసముంతురో, ఎవరు ధనముపై ప్రేమ గలిగియు దానిని బంధువులకును తల్లిదండ్రులు లేని బిడ్డలకును, నిరుపేదలకును బాటసారులకును యాచకులకును బానిసల మెడలు విడిపించుటకును నొసంగుదురో, ఎవరు నమాజు చేయుదురో, ఎవరు జకాతు (దానము) చెల్లింతురో వారును తాము చేసిన వాగ్దానమును పూర్తిచేయువారును, దారిద్ర్య కష్టములందును రోగనష్టములందును, యుద్ధసమయములందును ఓర్పుగలవారు, సజ్జనులు. వారే సత్యవంతులు. వారే భక్తులు.

178. యా-అయ్యుహల్ల-జీన-అమనూ-కుతిబ-తలై-కు-ముల్-ఖీసాసు-ఫిల్-ఖత్లా-అల్-హుర్రు-బిల్-హుర్రి-వల్-అబ్ దు-బిల్-అబ్ది-వల్-ఉన్సా-బిల్-ఉన్-సా-ఫమన్-ఉఫియ-లహూ-మిన్-అఖీహి-షైఉన్-ఫత్ తిబాఉయ్-బిల్-మత్-రూఫి-వ-అదా-ఉన్-ఇలైహి-బి-ఇ హ్సా-న్ జాలిక తఖ్-ఫీ-పుమ్మిర్-రబ్బి-కుమ్-వర-హ్మ-తున్-ఫ-మని త్-తదా-బత్ద-జాలిక-ఫలహూ-తఅజాబున్-అలీమ్. 179. వలకుమ్-ఫిల్-ఖీసాసి-హయా-తున్-యా-ఉలిల్-అల్-బాబి-ల-అల్లకుమ్-తత్తఖూన్. 180. కుతిబ-అలై-కుమ్-ఇజా-హజర-అహద-కుముల్-మౌతు-ఇన్-తరక-ఖైరనిల్-వసియ్యతు-లిల్-వాలిదైని-వల్-తఖ్-రబీన-బిల్-మత్-రూఫి-హఖ్ఖన్-తలల్-ముత్తఖీన్. 181. ఫ-మమ్-బద్దలహూ-బత్ద-మాసమి-అహూ-ఫ ఇన్నమా-ఇస్మూహూ-అలల్-లజీన-యుబద్ది-లూనహూ-ఇన్నల్లాహ-సమీ ఉన్-తలీమ్. 182. ఫ-మన్- ఖాఫ-మిమ్-మూసిన్-జన-ఫన్ బె-ఇస్మన్-ఫ-అస్-లహ-బై నహుమ్-ఫలా ఇస్మ-అలైహి-ఇన్నల్లాహ-గఫూరుర్-రహీమ్. 183. యా-అయ్యు-హల్ల-జీన-ఆమనూ-కుతిబ-అలైకు-ముస్-సేయాము-కమా-కుతిబ-అలల్లజీన.మిన్-ఖబ్లికుమ్-లఅల్లకుమ్-తత్తఖూన్. 184. అయ్యా-మమ్-మత్-దూ-దాతిన్-ఫమన్-కాన-మిన్-కుమ్-మరీజన్-బె-అలా-సఫరిన్-ఫఇద్దతుమ్-మిన్-అయ్యా-మిన్-ఉఖర్వ-అలల్ల జీన-యుతీఖూ-నహూ-ఫిద్-య-తున్-త-ఆము-మిస్ కీనిన్-ఫమన్-తతేవ్వత్-ఖైరన్-ఫహువ-ఖైరుల్-లహూ-వఅన్-త-సూమూ-ఖైరుల్-లకుమ్-ఇన్-కున్తుమ్-తఅ్లమూన్.



178. ఓ విశ్వాసులారా! వధింపఁబడిన వారివిషయము సమానముగ బదులు తీసికొనుట (ఖిసాస్) విధింపఁబడినది. స్వేచ్ఛా పరునకు బదులుగ స్వేచ్ఛాపరుని, బానిసకు బదులుగ బానినను, స్త్రీకి బదులుగ స్త్రీని (వధింపవలెను). పిదప ఎవని కేని ఆతని సోదరునుండి కొంతక్షమాపణ లభించినచో ధర్మప్రకారము దాని ననుసరింపవలెను. మంచితనముగా దాని నొసంగవలెను. ఇది మీ ప్రభువు నుండి గలిగిన సౌకర్యమును, అనుగ్రహమును. మరల దీని పిదపఁగూడ నెవఁడు అతిక్రమించునో వానికి దుఃఖకరమైన శిక్షగలదు. 179. ఓ బుద్ధిమంతులారా! సమానముగా బదులు తీసికొనుటలో మీకు గొప్ప ప్రాణలాభమున్నది. మీరు రక్షణపొందుటకు ఇది విధింపఁబడియె. 180. మీలో నెవ్వనికైన మరణకాలము సమీపించినపుడు ధనము వదలినచో ధర్మప్రకారముగా తల్లిదండ్రులకును బంధువులకును వసియ్యత్ (మరణశాసనము) చేయుట మీకు విధింపఁబడినది. ఈ ధర్మము భక్తులకు విధింపఁబడినది. 181. ఆ పిదప దానిని వినిన తరువాత మార్చినచో పాపము వసియ్యతును మార్చినవారిపైననే యున్నది. నిశ్చయముగా దేవుఁడు వినువాఁడు సర్వజ్ఞుడు. 182. వసియ్యత్ చేయువాఁడు పక్షపాతమో పాపమో చేయునని భీతి గలిగినచో నెవఁడు వారి మధ్య సంధికుదుర్చునో వానిపై ఎట్టి దోషము లేదు. నిశ్చయముగా దేవుఁడు క్షమించువాఁడు దయాళువు.183. ఓ ముసల్మానులారా! మీ పూర్వీకులకెట్లు ఉపవాస ధర్మము విధింపఁబడెనో అటులే మీరు భక్తులరగుటకై మీకును ఉపవాసములు విధింపఁబడినవి. 184. అవి గణింపఁబడిన కొద్ది దినములే. మీలో నెవఁడు రోగి లేక బాటసారిగా నుండునో వాఁడు ఆ లెక్క ఇతర దినములలో పూర్తి చేయవలెను. శక్తి గలిగినవారు ఒక నిఱుపేదకు భోజనము పెట్టవలెను. ఎవఁడు సంతసముతో సత్కార్యము చేయునో వానికి అది మేలగును. మీ రెఱింగినచో ఉపవాస ముండుటయే మీకు మేలు.

185. షహ్రు-రమజా-నల్లజీ-ఉన్‌జిల-ఫీహిల్-ఖుర్-ఆను-హుదల్-లిన్నాసి-వబయ్యి-నాతిమ్-మినల్-హుదా-వల్-ఫుర్-ఖాని-ఫమన్-షహిద-మిన్ కుముష్ షహ్ర-ఫల్-యసుమ్-హు-వమన్-కాన-మరీ-జన్-ఔ-అలా-సఫరిన్ ఫ-ఇద్దతుమ్-మిన్-అయ్యా మిన్-ఉఖర్. యురీ-దుల్లాహు-బికుముల్ యుస్ర-వలా-యురీదు-బికుముల్-ఉస్ర-వలి-తుక్-మిలుల్-ఇద్దత-వలి-తుకబ్బి-రుల్లాహ-తలా-మా-హదాకుమ్-వల-తల్లకుమ్-తష్ కురూన్. 186. వ-ఇజా-స-అల-క-ఇబాదీ-అన్నీ-ఫ-ఇన్నీ-ఖరీ-బున్-ఉజీబు-దత్-వ-తద్-దాఇ-ఇజా-ద-తాని-ఫల్-యస్-తజీబూ-లీ-వల్-యూమినూ-బీ-లఅల్ల-హుమ్-యర్ షదూన్. 187. ఉహిల్ల-లకుమ్ లైల-తస్-సియామిర్-రఫసు-ఇలా-నిసా-ఇకుమ్-హున్న-లిబాసుల్-లకుమ్-వ-అన్తుమ్-లి-బాసుల్-లహున్న-తలి-మల్లాహు-అన్నకుమ్-కున్-తుమ్-తఖ్ తానూన-అన్-ఫున కుమ్-ఫతాబ-అలైకుమ్-వ-తఫా-తన్‌కుమ్-ఫల్ఆన-బా-షిరూ-హున్న-వబ్-తగూ-మా-కత-బల్లా హు-లకుమ్-వకులూ-వష్-రబూ-హత్తా-యత-బయ్యన-లకుముల్ ఖైతుల్-అబ్-యజు-మినల్-ఖైతేల్-అస్వది-మినల్-ఫజ్రి-సుమ్మ-అతిమ్ముస్-సియామ-ఇలల్-లైలి- వలా-తుబాషిరూ - హున్న-వ-అన్తుమ్-ఆ-కిఫూన-ఫిల్-మసా-జిది-తిల్క హుదూ - దుల్లాహి - ఫలా-తఖ్-రబూహా-కజాలిక-యుబయ్యి-నుల్లాహు-ఆయాతిహీ-లిన్నాసి-లఅల్ల-హుమ్-యత్త-ఖూన్


سيقول ٢ ٢٩ البقرة ٢

شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَ
بَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ
فَلْيَصُمْهُ ۗ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ۗ
يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ ۖ وَلِتُكْمِلُوا الْعِدَّةَ
وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿١٨٥﴾ وَاِذَا
سَاَلَكَ عِبَادِيْ عَنِّيْ فَاِنِّيْ قَرِيْبٌ ۗ اُجِيْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا
دَعَانِ ۙ فَلْيَسْتَجِيْبُوْا لِيْ وَلْيُؤْمِنُوْا بِيْ لَعَلَّهُمْ يَرْشُدُوْنَ ﴿١٨٦﴾
اُحِلَّ لَكُمْ لَيْلَةَ الصِّيَامِ الرَّفَثُ اِلٰى نِسَآئِكُمْ ۗ هُنَّ
لِبَاسٌ لَّكُمْ وَاَنْتُمْ لِبَاسٌ لَّهُنَّ ۗ عَلِمَ اللّٰهُ اَنَّكُمْ كُنْتُمْ
تَخْتَانُوْنَ اَنْفُسَكُمْ فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنْكُمْ ۖ فَالْـٰٔنَ
بَاشِرُوْهُنَّ وَابْتَغُوْا مَا كَتَبَ اللّٰهُ لَكُمْ ۚ وَكُلُوْا وَاشْرَبُوْا حَتّٰى
يَتَبَيَّنَ لَكُمُ الْخَيْطُ الْاَبْيَضُ مِنَ الْخَيْطِ الْاَسْوَدِ مِنَ الْفَجْرِ ۖ
ثُمَّ اَتِمُّوا الصِّيَامَ اِلَى الَّيْلِ ۚ وَلَا تُبَاشِرُوْهُنَّ وَاَنْتُمْ
عٰكِفُوْنَ فِي الْمَسٰجِدِ ۗ تِلْكَ حُدُوْدُ اللّٰهِ فَلَا تَقْرَبُوْهَا ۗ
كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ اٰيٰتِهٖ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَّقُوْنَ ﴿١٨٧﴾

منزل ١

185. రమజాను నెలలో ఖురానెషరీపు ఒసంగఁబడెను. అది ప్రజలకు సన్మార్గము చూపునది. స్పష్టమైన సన్మార్గ సూచనలు గలది. సత్యాసత్యములను వేఱుపఱచునది. కావున మీలో నెవఁడు ఆ నెలను పొందునో తప్పక యందు ఉపవాస ముండవలెను. మఱియు నెవఁడు రోగిగా లేక బాటసారిగా నుండుఁనో యాతఁడు ఆ లెక్క ఇతర దినములలో పూర్తి చేయవలెను. దేవుడు మీ యెడ సౌకర్యము చేయఁగోరుచున్నాఁడు. మిమ్ము కష్టపెట్టకోరఁడు. ఇది మీరు లెక్క పూర్తిచేయుటకును మీకు సన్మార్గము చూపి నందులకు దేవుని మహిమ కొనియాడుటకును, మీరు కృతజ్ఞతను చూపుటకును (విధింపబడెను.) 186. నా భక్తులు నన్నుఁగూర్చి నిన్నడిగిన నేను సమీపము నందేయున్నాను. నన్ను వేఁడువాని ప్రార్థనను అంగీకరించుచున్నాను. వారునన్మార్గము పొందుటకై నా ఆజ్ఞల ననుసరింపవలెను. మఱి నాయందు విశ్వాసము వహించి యుండవలెను. (అని ఓ ముహమ్మద్ చెప్పుము) 187. ఉపవాసపు రాత్రులందు మీరు మీ స్త్రీలతో కలియుట ధర్మసమ్మతమైనది (హలాలైనది.) వారు మీ వస్త్రములు. మీరు వారి వస్త్రములు. మీరు మీ యాత్మలకు నష్టము చేయుచుండుట దేవునికి ఎఱుక. కావున మీ పై కనికరించి మిమ్ము క్షమించెను. ఇపుడు మీ స్త్రీలతో కలియుఁడు. దేవుఁడు మీకొఱకు లిఖించియున్న దానిని కోరుఁడు. ఉదయకాలపు తెల్లచాఱ, నల్లచాఱనుండి స్పష్టపడు లోపల భోజనము చేయుఁడు. ఆ పిదప ఉపవాసమును రాత్రి వఱకు పూర్తిచేయుఁడు. మీరు మసీదులలో ప్రార్థనకై నివసించు కాలమున మీ స్త్రీలతో కలియకుఁడు. ఇది దేవుడు నియమించిన హద్దులు, వాని చేరువకు పోకుఁడు. ప్రజలు భక్తిపరులగుటకై యిట్లు దేవుఁడు తనసూచనలను స్పష్టముగాఁ దెలుపుచున్నాఁడు.

188. వలా - తాకులూ -అమ్ - వాలకుమ్-బైనకుమ్-బిల్ బాతేలి-వ-తుద్లూ-బిహా-ఇలల్-హుక్కామి-లి-తాకులూ-ఫరీఖమ్-మిన్-అమ్ వా-లిన్నాసి-బిల్-ఇస్మి-వ-అన్తుమ్-తఅ్-లమూన్. 189. యస్-అలూనక-అనిల్-అహిల్లతి-ఖుల్-హియ-మవా-ఖీతు-లిన్నాసి-వల్ హజ్జ్. వలై-సల్-బిరు-బిఅన్-తాతుల్ - బుయూత-మిన్-జుహూ-రిహా-వలాకిన్నల్-బిర్ర-మని త్తఖా-వాతుల్-బుయూత-మిన్-అబ్వా-బిహా-వత్తఖుల్లా-హ-లఅల్లకుమ్-తుఫ్-లిహూన్. 190. వఖా-తిలూ-ఫీ-సబీ-లిల్లా-హిల్లజీన-యుఖాతి-లూనకుమ్-వలా-తఅ్-తదూ ఇన్నల్లాహ-లాయు-హిబ్బుల్-ముఅ్తదీన్. 191. వఖ్-తులూ-హుమ్-హైసు-సఖిఫ్-తుమూహుమ్-వ-అఖ్-రిజూ-హుమ్-మిన్-హైసు-అఖ్-రజూకుమ్-వల్-ఫిత్-నతు-అషద్దు-మినల్-ఖత్ల-వలా-తుఖా-తిలూహుమ్-ఇన్దల్-మస్-జిదిల్-హరామి-హత్తా-యుఖా-తిలూకుమ్-ఫీహి-ఫయిన్-ఖాతలూకుమ్-ఫఖ్తులూ-హుమ్-కజాలిక-జజా-ఉల్-కాఫిరీన్. 192. ఫఇ-నిన్-తహౌ-ఫ-ఇన్నల్లాహ-గఫూరుర్-రహీమ్. 193. వఖాతి-లూహుమ్-హత్తా-లాతకూన-ఫిత్-నతువ్-వయ-కూనద్-దీను-లి-ల్లాహి-ఫ-ఇనిన్-తహౌ-ఫలా - ఉేద్ వాన ఇల్లా-అలజ్-జాలిమీన్.



188. మీరు ఒకరి సొమ్ము నొకరు అన్యాయముగా గైకొనకుఁడు. ప్రజలసొత్తులలోని కొంత భాగమును అధర్మముగా గైకొనుటకు దానిని అధికారులయొద్దకుఁగొని పోకుఁడు. అది మీకుఁదెలిసియే యున్నది. 189. బాలచంద్రునిఁగూర్చి నిన్ను ప్రజలు ప్రశ్నించుచున్నారు. ఇది ప్రజలకును కాబాయాత్రకును కాలప్రమాణము అని చెప్పుము. మీరు ఇండ్లకు వెనుక వైపునుండి వచ్చుటలో సత్కార్యము లేదు.కాని సత్కార్యము దేవునియందు భయభక్తులు గలిగి యుండుటయే. ఇండ్లలో ాని ద్వారములనుండి ప్రవేశింపుఁడు. మీరు మోక్షము పొందుటకై దేవునియందు భయభక్తులు గలిగి యుండుఁడు. 190. మీతో యుద్ధము చేయువారితో దేవుని మార్గమందు యుద్ధము చేయుఁడు. కాని అక్రమము చేయకుఁడు. నిశ్చయముగా దేవుఁడు అక్రమము చేయువారిని ప్రేమింపఁడు. 191. వారు మీ కెచట దొరకిన నచ్చట వారిని చంపుఁడు. వారు మిమ్ములనెచ్చట నుండి తఱిమి వేసిరో మీరును వారిని అచ్చటనుండి తఱిమి వేయుఁడు. చంపుటకన్న మతము నాటంక పఱచుట ఘోరమైనది. మస్జిదె హరాము వద్ద వారు మీతో యుద్ధము చేయ నంతవఱకు మీరు వారితో యుద్ధముచేయకుఁడు. వారే మీతో యుద్ధము చేసిన మీరును వారిని వధింపుడు. ఇదియే ఆవిశ్వాసులకు శిక్ష. 192. మరల వారు మానుకొనినచో నిశ్చయముగా దేవుఁడు క్షమించు వాఁడు దయాళువు. 193. ఉపద్రవము (ఫసాదు) లేకుండ పోవునంత వఱకును దేవుని యాజ్ఞ స్థిరపడునంతవఱకును వారితో యుద్ధము చేయుఁడు. ఆపిదప వారు మానుకొన్నచో ఎట్టి దౌర్జన్యము అక్రమము జరుగదు. కాని దుర్మార్గులపై జరుగును.

194. అష్-షహ్రుల్-హేరాము-బిష్-షహ్-రిల్-హేరామి-వల్-హురుమాతు-ఖిసాసున్-ఫమనిత్-తదా-తలైకుమ్-ఫత్-తదూ-తలైహి-బి-మిస్లి-మత్తదా-తలైకుమ్-వత్తఖుల్లాహ-వత్ - లమూ-అన్నల్లాహ-మఅల్-ముత్తఖీన్. 195. వ-అన్-ఫిఖూ-ఫీసబీ-లిల్లాహి - వలా-తుల్ ఖూ-బి-ఐదీకుమ్-ఇలత్-తహ్లు-కతి-వ-అహ్సినూ-ఇన్నల్లాహ-యు-హిబ్బుల్ ముహ్సినీన్. 196. వ-అతిమ్ముల్-హజ్జ-వల్ ఉమ్రత-లిల్లాహి. ఫ-ఇన్-ఉహ్సిర్-తుమ్-ఫమస్-తైసర-మినల్ -హద్ఇ-వలా తహ్-లిఖూ-రుఊ-సకుమ్-హత్తా-యబ్-లుగల్ - హద్ యు-మహిల్లహూ-ఫమన్ - కాన-మిన్ కుమ్-మరీజన్-ఔ - బిహీ - అజెమ్-మిర్ -రాసిహీ-ఫఫిద్-యతుమ్-మిన్-సేయామిన్-ఔ-సద-ఖతిన్ - ఔ నుసుకిన్ - ఫ-ఇజా-అమిన్తుమ్-ఫమన్ -తమ -త్తత - బిల్ - ఉమ్రతి-ఇలల్ - హజ్జి - ఫమస్ - తైసర-మినల్-హద్యి-ఫమల్-లమ్ యజిద్ - ఫ-సేయాము సలా-సతి-అయ్యామిన్-ఫిల్-హజ్జి-వసబ్-తతిన్-ఇజా-రజత్తుమ్ తిల్క-అష-రతున్-కామి-లతున్-జాలిక - లిమల్ -లమ్ -యకున్ అహ్-లుహూ-హాజిరిల్-మస్-జిదిల్-హేరామి-వత్త-ఖుల్లాహ-వఅలమూ-అన్నల్లాహ-షదీదుల్-ఇఖాబ్. 197. అల్-హజ్జు-అష్-హురుమ్-మఅలూ-మాతున్-ఫమన్-ఫరజ-ఫీహిన్నల్-హజ్జ-ఫలా-రఫ-స-వలా-ఫుసూఖ-వలా-జిదాల-ఫిల్ హజ్జి. వమా-తఫ్ తలూ-మిన్-ఖైరిన్-యత్-లమ్ హుల్లాహు-వతజవ్వదూ-ఫఇన్న-ఖైరజ్-జాదిత్-తఖ్వా-వత్తఖూని-యా-ఉలిల్-అల్-బాబ్.



194. గౌరవమైన నెల గౌరవమైన నెలకుబదులుగానున్నది. గౌరవములో సమానతయుండవలెను. మీయెడ నెవరు దౌర్జన్యము చేయుదురో మీరును అంత దౌర్జన్యము వారిపై చేయుఁడు. దేవునికి భయపడుఁడు. దేవుఁడు భయభక్తులు గలవారికి తోడైయున్నాఁడని తెలిసికొనుఁడు. 195. దేవుని మార్గమందు ఖర్చు చేయుఁడు. మీ చేతులార మీ ప్రాణములను వినాశములో పడవేయకుఁడు. సత్కార్యములు చేయుఁడు. నిశ్చయముగా దేవుఁడు సత్కార్యములు చేయువారిని ప్రేమించును. 196. దేవుని కొఱకు హజ్ (కాబాయాత్ర) ఉమ్రా (కాబా దర్శనము) పూర్తి చేయుఁడు. మీ కేదియైన ఆటంకము గలిగినచో మీకు లభించు ఖుర్బానీ మీరు చేసితీఱవలెను. ఖుర్బానీ జంతువు దాని చోటునకు చేరునంతవఱకు మీరు మీ తలక్షౌరముచేసికొనకుఁడు, మీలో నెవఁడైన రోగియైనచో లేదా వాని తలకు బాధ యున్నచో ఉపవాసములు లేక ఖుర్బానీ దానికి బదులున్నది. మీలో నెవఁడైన మనశ్శాంతిపొంది ఉమ్రాతో హజ్జును కలిపి లాభము పొందిన యెడల నాతఁడు తనకు లభించిన ఖుర్బానీ ఇయ్యవలెను. ఎవ్వనికైన ఖుర్బానీ లభింపనిచో ఆతఁడు హజ్ దినములలో మూడుదినములును హజ్ నుండి మరలిన పిదప ఏడుదినములును ఉపవాసముండవలెను. ఇది పూర్తి పదిదినముల ఉపవాసమాయెను. ఈ ధర్మము, ఎవరి గృహస్థులు కాబా మసీదు దగ్గఱ లేరో వారికొఱకున్నది. దేవునికి భయపడుఁడు. నిశ్చయముగా దేవుని శిక్ష చాల కఠినమైనది అని తెలిసికొనుఁడు. 197. హజ్ (కాబాయాత్ర)నెలలు తెలిసినవే. కావున వానిలో నెవరు యాత్రచేయ పూనుకొందురో వారు తమ భార్యలతో కలియుటగాని అక్రమములుగాని జగడములుగాని హజ్ సమయములో చేయరాదు. ఏ సత్కార్యము చేయుదురో దేవుఁడు దాని నెఱుంగును. దారి ఖర్చులు సిద్ధము చేసికొనుఁడు. దానివలని మేలు భిక్షము నుండి రక్షణగలుగును. ఓ బుద్ధిమంతులారా! నాకే భయపడుఁడు.

198. లైస-తలైకుమ్-జునా-హున్-అన్-తబ్-తగూ-ఫజ్ లమ్ మిర్ రబ్బికుమ్ - ఫఇజా - అఫజ్ తుమ్ - మిన్ - అరఫాతిన్ ఫజ్కురుల్లాహ-ఇన్దల్-మష్-తరిల్-హరామి-వజ్-కురూహు-కమా-హదాకుమ్-వఇన్-కున్తుమ్-మిన్-ఖబ్లిహీ-లమి-నజ్-జాల్లీన్. 199. సుమ్మ-అఫీజూ-మిన్-హైసు-అఫా-జన్నాసు-వస్తగ్-ఫిరుల్లాహ-ఇన్నల్లాహ-గఫూరుర్-రహీమ్. 200. ఫ-ఇజా-ఖజైతుమ్-మనా-సిక-కుమ్-ఫజ్-కురుల్లాహ-కజిక్-రికుమ్-ఆబా-అకుమ్-ఔ-అషద్ద-జిక్-రన్-ఫమినన్-నాసి-మన్-యుఖూలు-రబ్బనా-ఆతినా-ఫిద్-దున్యా-వమా-లహూ-ఫిల్-ఆఖిరతి-మిన్-ఖలాఖ్. 201. వ-మిన్-హుమ్-మన్-యఖూలు-రబ్బనా-ఆతినా-ఫిద్-దున్యా-హసనతన్-వ-ఫిల్-ఆఖిరతి-హసనతన్-వఖినా-తజాబన్నార్. 202. ఉలా-ఇక-లహుమ్-నసీబుమ్ - మిమ్మా-కసబూ-వల్లాహు-సరీఉల్-హిసాబ్. 203. వజ్కురుల్లాహ-ఫీ-అయ్యామిమ్-మఅ్-దూదాతిన్-ఫమన్ తఅజ్జల-ఫీ-యౌమైని-ఫలా-ఇస్మ తలైహి-వమన్ తఅఖ్ఖర-ఫలా-ఇస్మ-తలైహి-లిమనిత్తఖా-వత్త-ఖుల్లాహ-వత్లమూ-అన్నకుమ్-ఇలైహి-తుహ్-షరూన్.



198. మి దేవుని అనుగ్రహమును సంపాదించుకొనుటవలన మీపై దోషములేదు. అరఫాతునుండి మీరు మరలి వచ్చునపుడు మష్అరె హరాము వద్ద దేవునిని ధ్యానింపుఁడు. మఱియు స్మరింపుఁడు. ఆతఁడు మీకు నేర్పిన విధమున ఆతనిని జ్ఞప్తి చేయుఁడు. నిశ్చయముగా మీకు దీనికి ముందు సన్మార్గము దెలియకుండెను. 199. పిదప ప్రజలు ఎచ్చట నుండి మరలుదురో అచ్చటనుండి మీరును మరలుఁడు. దేవుని క్షమాపణ వేడుకొనుఁడు. నిశ్చయముగా దేవుఁడు క్షమించువాఁడు దయాళువు. 200. ఆ పిదప మీరు కాబాయాత్ర ఆచారములు పూర్తిచేసినపుడు మీ తాతముత్తాతలను ఎట్లు జ్ఞప్తికిఁ దెచ్చికొనుచుంటిరో, అట్లును, దానికన్న హెచ్చుగాను దేవుని స్మరింపుఁడు. ప్రజలలో కొందఱు, ఓ మా ప్రభూ! మాకు ఇహలోకమందే (మేలు) ఒసంగుము అని చెప్పుదురు. అట్టి వారికి పరలోకమునందెట్టి భాగము లభింపదు. 201. వారిలో కొందఱు ఓ మా ప్రభువా! మాకు ఇహమునందును, పరమునందును మేలు నొసంగుము. మమ్ము నరక బాధ నుండి రక్షింపుము అని పలుకుదురు. 202. అట్టివారికే వారు సంపాదించిన దాని నుండి భాగము లభించును. దేవుఁడు త్వరగా లెక్క చూచువాఁడు. 203. లెక్కింపఁబడు కొద్ది దినములు దేవుని స్మరింపుఁడు. ఎవఁడు తొందరగా రెండు దినములలోనే తిరిగిపోవునో వానిపై ఎట్టి దోషము లేదు. ఎవఁడు నిదానించి నిలిచిపోవునో, వాని పైనను ఎట్టిదోషము లేదు. అది దేవునికి భయపడువారికి నున్నది. దేవునికి భయపడుఁడు. మీరందఱు ఆతనివద్దకే రప్పింపఁబడుదురని తెలిసికొనుఁడు.

204. వ-మినన్-నాసి-మన్-యుత్-జిబుక-ఖౌలుహూ-ఫిల్-హేయా-తిద్-దున్యా-వయుష్-హిదుల్లాహ-తలా-మా-ఫీ ఖల్బిహీ - వహువ-అలద్దుల్-ఖిసామ్. 205. వఇజా-తవల్లా-సతే-ఫిల్అర్-జిలియుఫ్-సిద-ఫీహా-వయుహ్-లికల్ హర్స-వన్-నస్ల-వల్లాహు-లా-యుహిబ్బుల్-ఫసాద్. 206. వ-ఇజా-ఖీల-లహుత్-తఖిల్లాహ-అఖజేత్ - హుల్ - ఇజ్జతు - బిల్ - ఇస్మి-ఫహ-స్బుహూ-జహన్నము - వల-బీసల్ మిహాద్. 207. వమినన్-నాసి-మన్-యష్రీ-నఫ్-సహుబ్-తిగాఅ-మర్-జాతిల్లాహి-వల్లాహు-రఊ-ఫుమ్-బిల్-ఇబాద్. 208. యా-అయ్యు-హల్ల జీన-ఆమనుద్-ఖులూ-ఫిస్-సిల్మి-కాఫ్ఫ-తన్ -వలాతత్-తబి-ఊ-ఖుతువా-తిష్-షైతేని-ఇన్నహూ-లకుమ్-తేదువ్వుమ్ ముబీన్. 209. ఫఇన్-జెలల్ తుమ్-మిమ్-బత్-ది-మాజా-అత్-కుముల్-బయ్యినాతు-ఫత్ల-మూ-అన్నల్లాహ-తజీ-జున్-హేకీమ్. 210. హల్-యన్-జురూన-ఇల్లా-అన్-యాతియ-హు ముల్లాహు-ఫీజులలిమ్-మినల్-గమామి-వల్-మలా-ఇకతు-వఖు-జియల్-అమ్రు-వ-ఇలల్లాహి-తుర్-జడేల్-ఉమూర్. 211. సల్-బనీ-ఇస్రాయీల-కమ్-ఆతైనా-హుమ్-మిన్-ఆయ-తిమ్-బయ్యినతిన్-వమన్-యుబద్దిల్-నిత్-మతల్లాహి-మిమ్-బత్-ది-మా-జా అత్ హు-ఫఇన్నల్లాహ-షదీదుల్-ఇఖాబ్.



204. ప్రజలలోని కొందఱి పలుకులు ఇహలోక జీవనము నందు నీకు సమ్మతమగుచున్నవి. వారు తమ మనస్సులోనున్న దానికి దేవునిని సాక్షిగా పెట్టుచున్నారు. వారు ఘోరమైన జగడములాడువారు. 205. నీ యొద్ద నుండి మరలినచో దేశములో వినాశము గలిగించుటకును, పొలములను జీవులను నాశము చేయుటకును యత్నించుచు తిరుగుదురు. దేవుఁడు ఉపద్రవమును ప్రేమింపఁడు. 206. దేవునికి భయపడుఁడు అని వారికి చెప్పినపుడు వారి గర్వము పాపమునకై వారిని ప్రేరేపించును. కావున వారికి నరకము చాలును. అది చాల చెడ్డనివాసము. 207. ప్రజలలో కొందఱు దేవుని ప్రీతి పడయుటకై తమ యాత్మలను అమ్ముచున్నారు. దేవుఁడు తన భక్తులయెడ చాల కనికరము గలవాఁడు. 208. ఓ విశ్వాసులారా! ఇస్లాములో సంపూర్ణముగా ప్రవేశింపుఁడు. సైతాను జాడల ననుసరింపకుఁడు. నిశ్చయముగా వాఁడు మీకు స్పష్టమైన విరోధి. 209. మీకు స్పష్టమైన ధర్మములు (ఆజ్ఞలు) వచ్చినపిదపను మీరు జాఱినచో నిశ్చయముగా దేవుఁడు సర్వశక్తుఁడనియు వివేచనాపరుఁడనియుఁ దెలిసికొనుఁడు. 210. ఏమి? వారు దేవుఁడును దేవదూతలును మేఘముల నుండి రాఁగా కార్యము ముగిసిపోవలెనని వేచియున్నారా! సర్వకార్యములును దేవుని యొద్దకే మరలును. 211. ఇస్రాయీలీయుల నడుగుము. మేము వారికి ఎన్ని స్పష్టమైన సూచనల నొసంగితిమో? మఱెవఁడు దేవుని అనుగ్రహము గలిగిన పిదప తాఱుమాఱు చేయునో నిశ్చయముగ దేవుఁడు చాల కఠినముగ శిక్షించును.

212. జుయ్యిన-లిల్లజీన-కఫరుల్-హయాతుద్-దున్యా-పయస్-ఖరూన-మినల్ల జీన-ఆమనూ-వల్ల జీనత్-తఖే-ఫౌఖహుమ్-యౌమల్-ఖియామః వల్లాహు-యర్-జుఖు-మన్-యషాఉ-బిగైరి-హిసాబ్ 213. కాన-న్ నాసు-ఉమ్మ-తన్-వాహి-దతన్-ఫ-బఅ-నల్లాహున్-నబీ-యీన-ముబష్-షిరీన-వ-మున్-జీరీన-వ-అన్ జల-మత-హుముల్-కితాబ-బిల్-హఖ్ఖి-లి-యహ్ కుమ-బైనన్ నాసి-ఫీమఖ్ - తలఫూ-ఫీహి వమఖ్-తలఫ-ఫీహి-ఇల్-లల్లజీన-ఊతూహు-మిమ్-బఅది-మాజా అత్-హుముల్-బయ్యినాతు-బగ్-యమ్-బైన-హుమ్-ఫ-హదల్లా-హుల్ల జీన-ఆమనూ-లిమఖ్-తలఫూ-ఫీహి-మినల్-హఖ్ఖి-బిఇజ్ నిహీ-వల్లాహు-యహ్దీ-మన్-యషాఉ-ఇలా-సిరాతిమ్-ముస్తఖీమ్. 214. అమ్-హసిబ్-తుమ్-అన్తద్-ఖులుల్-జన్నత-వలమ్మా-యాతికుమ్-మసలుల్ల జీన ఖలౌ-మిన్-ఖబ్-లికుమ్. మస్సత్-హుముల్-బాసాఉ-వజ్-జర్రావు-వజుల్-జిలూ-హత్తా-యఖూ-లర్-రసూలు వల్లజీన-ఆమనూ-మతహూ-మతా-నస్రుల్లాహి-అలా-ఇన్న-నస్-రల్లాహి-ఖరీబ్. 215. యస్ అలూనక-మాజా-యున్-ఫిఖూన-ఖుల్-మా-అ-న్ ఫఖ్ తుమ్-మిన్ ఖైరిన్-ఫలిల్-వాలిదైని-వల్-అఖ్-రబీన-వల్-యతామా-వల్-మసాకీని-వబ్-నిస్-సబీలి-వమా-తఫ్ తలూ-మిన్-ఖైరిన్ ఫ-ఇన్నల్లాహ-బిహీ-తలీమ్.



212. అవిశ్వాసులు ఇహలోక జీవితముపై మోహపడినారు. విశ్వాసులతో పరిహాస మాడుచున్నారు. తీర్పు దినము నందు భక్తులైనవారు అవిశ్వాసులుకన్న గొప్పగానుందురు. దేవుఁడు తాను కోరిన వారికి లెక్క లేకుండ సంపద నొసంగును. 213. మానవులందఱును ఒకే మతమునందుండిరి. పిదప దేవుఁడు, సంతోషవార్త వినిపించుచు భయబోధ చేయునట్టి ప్రవక్తలను పంపెను. ప్రజలు ఏ విషయము నందు వివాదము లాడుదురో దానిఁగూర్చి తీర్పు చేయుటకు దేవుఁడు వారికి సత్యమైన గ్రంథ మొసంగెను. గ్రంథ మొసంగఁబడిన ప్రజలే తమలోని ద్వేషము వలన తమకు స్పష్టమైన ధర్మములు వచ్చిన పిదపఁగూడ గ్రంథమును గూర్చి వివాదము లాడిరి. పిదప దేవుఁడు వారు వివాదము లాడుచున్న విషయమందు విశ్వాసులకు తన ఆజ్ఞచే సత్యమును చూపెను. దేవుఁడు తాను ఇష్టపడినవారికి సన్మార్గము చూపుచున్నాఁడు. 214. ఏమీ? మీరు స్వర్గములో ప్రవేశింతుమని తలంచితిరా? మీకు ముందు గడచిన వారికి సంభవించినట్టి స్థితిగతులు మీకు ఇంకను సంభవింపలేదు. వారికి కష్టములును బాధలును గలిగినవి. వారు విదిలింపఁబడి, ప్రవక్తయు అతనితో నున్న విశ్వాసులును దేవుని సహాయము ఎప్పుడు కలుగునా అని చెప్పసాగిరి. వినుఁడు. దేవుని సహాయ్యము సమీపములోనే రానున్నది. 215. ఏమి ఖర్చు చేయవలెను? అని వారు నిన్ను అడుగు చున్నారు. మీరు ఖర్చు చేయునట్టి ధనము, తల్లిదండ్రులకును, బంధువులకును, ప్రయాణికులకును వినియోగింపవలెను. మీరెట్టిమేలు చేసినను అది నిశ్చయముగా దేవునికిఁదెలియునని చెప్పుము.

216. కుతిబ-తలైకుముల్-ఖితాలు-వహువ-కుర్-హుల్-లకుమ్-వ-తసా-అన్-తక్-రహూ-షై-అన్-వహువ ఖైరుల్-లకుమ్-వ-తసా-అన్-తుహిబ్బూ-షై-అన్-ఫహువ-షర్రుల్-లకుమ్-వల్లాహు-యత్-లము-వ-అన్తుమ్-లాత-త్-లమూన్. 217. యస్-అలూనక-తనిష్-షహ్-రిల్-హరామి-ఖితాలిన్-ఫీహి-ఖుల్-ఖితాలున్-ఫీహి-కబీరున్-వ-సేద్దున్-తన్సబీ-లిల్లాహి-వ-కుఫ్రుమ్-బిహీ-వల్మస్జిదిల్-హరామి-వ-ఇఖ్ రాజు-అహ్-లిహీ-మిన్హు-అక్బరు-ఇన్దల్లాహి-వల్ఫిత్-నతు-అక్బరు-మినల్-ఖత్-లి.వలా-యజాలూన-యుఖాతి-లూనకుమ్-హత్తా-యరుద్దూ-కుమ్ తన్-దీనికుమ్ ఇనిస్ తతాఓ. వమన్-యర్-తదిద్-మిన్-కుమ్తన్దీనిహీ-ఫ-యముత్-వహువ-కాఫిరున్-ఫ-ఉలా-ఇక-హ్బితత్-అత్-మాలుహుమ్ ఫిద్-దున్యా-వల్-ఆఖిరతి-వఉలా ఇక-అస్-హాబున్నారి-హుమ్-ఫీహా ఖాలిదూన్ 218. ఇన్నల్ల-జీన-ఆమనూ-వల్ల-జీన-హాజరూ-వజాహదూ-ఫీ-సబీలిల్లాహి-ఉలాఇక-యర్ జూన-రహ్మతల్లాహి-వల్లాహు-గఫూరుర్-రహీమ్. 219. యస్-అలూ-నక-అనిల్-ఖమ్రి-వల్-మైసిరి-ఖుల్-ఫీహిమా-ఇస్మున్-కబీ-రున్-వ-మనాఫి-ఉ-లిన్నాసి-వ-ఇస్ము-హుమా-అక్బరు-మిన్-నఫ్-ఇహిమా. వయస్-అలూ-నక-మాజా యున్-ఫిఖూన్. ఖులిల్-తఫ్వ-కజాలిక-యుబయ్యి-నుల్లాహు-లకుముల్-ఆయాతి-లతల్లకుమ్-తత-ఫక్కరూన.



كُتِبَ عَلَيْكُمُ الْقِتَالُ وَهُوَ كُرْهٌ لَّكُمْ ۖ وَعَسَىٰ أَن تَكْرَهُوا شَيْئًا
وَهُوَ خَيْرٌ لَّكُمْ ۖ وَعَسَىٰ أَن تُحِبُّوا شَيْئًا وَهُوَ شَرٌّ لَّكُمْ ۗ وَاللَّهُ
يَعْلَمُ وَأَنتُمْ لَا تَعْلَمُونَ ﴿٢١٦﴾ يَسْأَلُونَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ
قِتَالٍ فِيهِ ۖ قُلْ قِتَالٌ فِيهِ كَبِيرٌ ۖ وَصَدٌّ عَن سَبِيلِ اللَّهِ وَ
كُفْرٌ بِهِ وَالْمَسْجِدِ الْحَرَامِ وَإِخْرَاجُ أَهْلِهِ مِنْهُ أَكْبَرُ عِندَ
اللَّهِ ۚ وَالْفِتْنَةُ أَكْبَرُ مِنَ الْقَتْلِ ۗ وَلَا يَزَالُونَ يُقَاتِلُونَكُمْ
حَتَّىٰ يَرُدُّوكُمْ عَن دِينِكُمْ إِنِ اسْتَطَاعُوا ۚ وَمَن يَرْتَدِدْ
مِنكُمْ عَن دِينِهِ فَيَمُتْ وَهُوَ كَافِرٌ فَأُولَٰئِكَ حَبِطَتْ
أَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَالْآخِرَةِ ۖ وَأُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ
هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢١٧﴾ إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَاجَرُوا
وَجَاهَدُوا فِي سَبِيلِ اللَّهِ ۙ أُولَٰئِكَ يَرْجُونَ رَحْمَتَ اللَّهِ ۚ
وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢١٨﴾ يَسْأَلُونَكَ عَنِ الْخَمْرِ وَالْمَيْسِرِ ۖ
قُلْ فِيهِمَا إِثْمٌ كَبِيرٌ وَمَنَافِعُ لِلنَّاسِ وَإِثْمُهُمَا أَكْبَرُ
مِن نَّفْعِهِمَا ۗ وَيَسْأَلُونَكَ مَاذَا يُنفِقُونَ ۖ قُلِ الْعَفْوَ ۗ
كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمُ الْآيَاتِ لَعَلَّكُمْ تَتَفَكَّرُونَ ﴿٢١٩﴾

216. మీరు యుద్ధము చేయునట్లు మీకు విధింపఁబడినది. అది మీకు భారముగాతోఁచును. బహుశ మీకు కష్టము అని తోఁచుచున్నయది మీకు మేలుగా నుండును. బహుశ మీకు మంచిది అనితోఁచుచున్నయది మీకు కీడుగానుండును కాఁబోలు. దేవుఁడు సర్వము నెఱుంగును. మీకుఁదెలియదు. 217. వారు హరామ్ (నిషిద్ధ) మాసములో యుద్ధము చేయుటను గూర్చి నిన్ను ప్రశ్నించుచున్నారు. అందు యుద్ధము చేయుట మహాపాపము అని చెప్పుము. దేవుని మార్గమును ఆక్షేపించుటయు, దేవుని తిరస్కరించుటయు, కాబా మసీదు నుండి ఆటంక పఱచుటయు, అచ్చటి వారిని తఱుముటయు, దేవునియొద్ద చాల ఘోరమైన పాతకమగును. ప్రజలను మతము నుండి తొలఁగించుట వధించుట కన్న ఘోరమైనది. అవిశ్వాసులు శక్తిపొందినచో మీరు మీ మతము నుండి భ్రష్టులగు నంతవఱకు సదా మీతో యుద్ధము చేయుచునే యుందురు. మీలో నెవరైనను మతభ్రష్టులై అవిశ్వాసులుగా చచ్చినచో అట్టివారి కర్మములు ఇహమునందును పరమునందును వృధఅగును. మఱియు వారు నరకనివాసులు. అందే వారు చిరకాల ముందురు. 218. నిశ్చయముగా నెవరు విశ్వసించిరో ఎవరు తమ జన్మభూమిని విడనాడి దేవుని మార్గమందు యుద్ధము చేసిరో, వారు దేవుని కృపను ఆసించుచున్నారు. దేవుఁడు క్షమించువాఁడు, దయాళువు. 219. వారు, సారాయిని గూర్చియు జూదమును గూర్చియు నిన్ను ప్రశ్నించుచున్నారు. ఆ రెంటిలోను మహాపాపమున్నది. మఱియు ప్రజలకు లాభమును గలదు. కాని వాని లాభముకన్న వాని పాపము చాల అధికమైనది అని చెప్పుము. ఏమి ఖర్చు చేయవలెనని నిన్ను వారు ప్రశ్నించుచున్నారు. ఖర్చులు పోను మిగిలినది అని చెప్పుము. ఇట్లు మీరు ఇహమును పరమును గూర్చి యోచించుటకై దేవుఁడు మీ కొఱకు ధర్మములను దెలుపు చున్నాఁడు.

220. ఫిద్-దున్యా-వల్-ఆఖిరతి. వయస్-అలూ-నక-తనిల్ యతామా. ఖుల్-ఇస్లా-హుల్-లహుమ్ ఖైరున్-వ-ఇన్-తుఖా-లితూహుమ్-ఫ-ఇఖ్-వాను-కుమ్-వల్లాహు-యత్-లముల్-ముఫ్-సిద-మినల్-ముస్-లిహి-వలౌ-షా-అల్లాహు-ల అత్-నత-కుమ్-ఇన్నల్లాహ-అజీ-జున్-హకీమ్. 221. వలా-తన్-కిహుల్-ముష్రి-కాతి-హత్తా-యూమిన్న-వల-అమ-తుమ్-మూమి నతున్-ఖైరుమ్-మిమ్-ముష్-రికతిన్-వలౌ-అత్-జబత్-కుమ్-వలాతున్-కిహుల్-ముష్-రికీన-హత్తా-యూమినూ-వల-అబ్దుమ్ మూ-మినున్-ఖైరుమ్-మిమ్-ముష్-రికిన్-వలౌ-అత్-జబ-కుమ్-ఉలా ఇక-యద్-ఊన-ఇలన్నారి-వల్లాహు-యద్ డూ-ఇలల్-జన్నతి-వల్-మగ్-ఫిరతి-బిఇజ్-నిహీ-వ-యు-బయ్యిను ఆయా-తిహీ-లిన్నాసి-లఅల్ల-హుమ్-యతజక్కరూన్. 222. వ-యస్-అలూ-నక-అనిల్-మహీజి-ఖుల్-హువ-అజన్-ఫత్తజి-లున్-నిసాఅ-ఫిల్-మహీజి-వలా-తఖ్-రబూ-హున్న-హత్తా-యత్-హుర్న-ఫ-ఇజా-తతహ్-హర్న-ఫాతూ-హున్న-మిన్-హైసు-అమర-కుముల్లాహు. ఇన్నల్లా-హ-యుహిబ్బుత్ తవ్వా - బీన-వ-యుహిబ్బుల్-ముత-తహ్హి-రీన్. 223. నిసా-ఉకుమ్-హర్సుల్-లకుమ్. ఫాతూ-హర్-సకుమ్-అన్నాషీతుమ్-వఖెద్దిమూ-లిఅన్-ఫుసికుమ్ -వత్త-ఖుల్లాహ-వత్-లమూ-అన్నకుమ్-ములా-ఖూహు-వ-బష్-షిరిల్-మూమినీన్ 224. వలా-తజ్- తలు-ల్లాహ-ఉర్-జతల్-ల-ఐమా-నికుమ్-అన్-తబర్రూ-వతత్తఖూ-వతున్-లిహూ-బైనన్నాసి-వల్లాహు-సమీ-ఉన్-అలీమ్.


سیقول ۲ ۳۶ البقرة ۲

فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۗ وَيَسْـَٔلُوْنَكَ عَنِ الْيَتٰمٰى ۭ قُلْ اِصْلَاحٌ
لَّهُمْ خَيْرٌ ۭ وَاِنْ تُخَالِطُوْهُمْ فَاِخْوَانُكُمْ ۭ وَاللّٰهُ يَعْلَمُ الْمُفْسِدَ
مِنَ الْمُصْلِحِ ۭ وَلَوْ شَاۗءَ اللّٰهُ لَاَعْنَتَكُمْ ۭ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ۝۲۲۰
وَلَا تَنْكِحُوا الْمُشْرِكٰتِ حَتّٰى يُؤْمِنَّ ۭ وَلَاَمَةٌ مُّؤْمِنَةٌ خَيْرٌ مِّنْ
مُّشْرِكَةٍ وَّلَوْ اَعْجَبَتْكُمْ ۚ وَلَا تُنْكِحُوا الْمُشْرِكِيْنَ حَتّٰى يُؤْمِنُوْا ۭ
وَلَعَبْدٌ مُّؤْمِنٌ خَيْرٌ مِّنْ مُّشْرِكٍ وَّلَوْ اَعْجَبَكُمْ ۭ اُولٰۗىِٕكَ
يَدْعُوْنَ اِلَى النَّارِ ۚ وَاللّٰهُ يَدْعُوْٓا اِلَى الْجَنَّةِ وَالْمَغْفِرَةِ
بِاِذْنِهٖ ۚ وَيُبَيِّنُ اٰيٰتِهٖ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ۝۲۲۱ ع وَ
يَسْـَٔلُوْنَكَ عَنِ الْمَحِيْضِ ۭ قُلْ هُوَ اَذًى ۙ فَاعْتَزِلُوا النِّسَاۗءَ فِي
الْمَحِيْضِ ۙ وَلَا تَقْرَبُوْهُنَّ حَتّٰى يَطْهُرْنَ ۚ فَاِذَا تَطَهَّرْنَ فَاْتُوْهُنَّ
مِنْ حَيْثُ اَمَرَكُمُ اللّٰهُ ۭ اِنَّ اللّٰهَ يُحِبُّ التَّوَّابِيْنَ وَيُحِبُّ
الْمُتَطَهِّرِيْنَ ۝۲۲۲ نِسَاۗؤُكُمْ حَرْثٌ لَّكُمْ ۠ فَاْتُوْا حَرْثَكُمْ اَنّٰى شِئْتُمْ ۠
وَقَدِّمُوْا لِاَنْفُسِكُمْ ۭ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْٓا اَنَّكُمْ مُّلٰقُوْهُ ۭ وَ
بَشِّرِ الْمُؤْمِنِيْنَ ۝۲۲۳ وَلَا تَجْعَلُوا اللّٰهَ عُرْضَةً لِّاَيْمَانِكُمْ اَنْ
تَبَرُّوْا وَتَتَّقُوْا وَتُصْلِحُوْا بَيْنَ النَّاسِ ۭ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ۝۲۲۴

منزل ۱

220. ముసల్మానులు, తండ్రులు లేని బిడ్డలను గూర్చి నిన్ను ప్రశ్నించుచున్నారు. వారి కార్యము సవరించుట శ్రేష్ఠము. వారి ఖర్చును మీరు కలుపుకొన్నచో వారు మీ సహోదరులే. చెఱుచు వాఁడెవఁడో సవరించు వాఁడెవఁడో దేవునికిఁదెలియును, దేవుఁడు కోరినచో మిమ్ములను కష్టపెట్టియుండును. నిశ్చయముగా దేవుఁడు సర్వశక్తుఁడు వివేచనాపరుఁడు అని పలుకుము. 221. దేవునికి సాటి కల్పించునట్టి స్త్రీలను వారు విశ్వసించు నంతవఱకు మీరు వివాహమాడకుఁడు, అవిశ్వాసురాలగు స్త్రీ మీకు నచ్చినను ఆమె కంటెను నిశ్చయముగా, విశ్వసించి ముసల్మానులైన బానిస స్త్రీ శ్రేష్ఠురాలు, అవిశ్వాసులు విశ్వసించునంత వఱకు (ముసల్మాను స్త్రీలతో) వారి వివాహము చేయింపకుఁడు. అవిశ్వాసి మీకు నచ్చినను నిశ్చయముగా విశ్వసించి ముసల్మానుఁడైన బానిస, వాని (అవిశ్వాసి) కంటె శ్రేష్ఠుఁడు. వారు నరకమార్గమునకు పిలుచువారు. దేవుఁడు తన సెలవుచే స్వర్గమునకును మన్నింపునకును పిలుచుచున్నాఁడు. ప్రజలు బోధను గ్రహించుటకై తన సూచనలను విశదముగా వారికిఁదెలుపుచున్నాఁడు. 222. వారు (ముసల్మానులు) నిన్ను స్త్రీల ఋతువులను గూర్చి అడుగుచున్నారు. అది అసహ్యమును నష్టకరమును కావున ఋతుకాలమునందు స్త్రీల నుండి వేఱుగా నుండుఁడు. వారు శుద్ధి యగు నంతవఱకు వారిని సమీపింపకుఁడు. వారు పవిత్రురాండ్రు అయినపుడు దేవుడు మీకు సెలవిచ్చిన చోటున సంభోగింపుడు, నిశ్చయముగా దేవుడు క్షమాపణ కోరువారిని, పవిత్రులుగానుండు వారిని ప్రేమించునని చెప్పుము. 223. మీ స్త్రీలు మీ పొలము వంటివారు. కావున మీ పొలములకు మీరు కోరినట్లు రండు, మీరు మీ యాత్మలకుఁగాను భవిష్యత్తును గూర్చి ప్రయత్నింపుఁడు. దేవునికి భయపడుఁడు. మీరు దేవుని సన్నిధానమునకుఁ బోవలసి యున్నదని తెలిసికొనుఁడు. ఓ ప్రవక్త! విశ్వాసులకు సంతోషవార్త వినిపింపుము. 224. మీరు ఉపకారమును భక్తిని ప్రజల మధ్య సంధి కూర్చుటను వదలుకొనుటకై మీరు దేవుని నామమును ఒట్టుగా పెట్టుకొనకుఁడు. దేవుఁడు సర్వమును వినుచు నెఱుంగుచున్నాఁడు.

225. లాయు-ఆఖిజు-కుముల్లాహు-బిల్-లగ్వి-ఫీ-ఐమా-నికుమ్-వలాకిన్-యు-ఆ-ఖిజు కుమ్-బిమా-కసబత్-ఖులూ-బుకుమ్-వల్లాహు-గఫూరున్-హలీమ్. 226. లిల్లజీన-యూలూన-మిన్-నిసా-ఇహిమ్-తరబ్బుసు-అర్బఅతి-అష్-హరిన్ - ఫయిన్ - ఫాఉ-ఫఇన్నల్లాహ-గఫూరుర్-రహీమ్. 227. వ-ఇన్-తజముత్-తలాఖ-ఫ-ఇన్నల్లాహ-సమీ-ఉన్-తలీమ్. 228. వల్-ముతల్ల-ఖాతు-యత-రబ్బస్న-బి-అన్-ఫుసి-హిన్న-సలాసత-ఖురూ-ఇన్. వలా-యహిల్లు-లహున్న-అయ్-యక్-తుమ్న-మాఖల-ఖల్లాహు-ఫీ-అర్-హామి-హిన్న-ఇన్-కున్న-యూమిన్న-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖిరి. వబు-ఊలతు-హున్న-అహఖ్-ఖు-బిరద్ది-హిన్న-ఫీ జాలిక-ఇన్-అరాదూ-ఇస్లాహన్-వలహున్న-మిస్-లుల్లజీ-అలై-హిన్న-బిల్-మత్-రూఫి-వలిర్-రిజాలి. తలై-హిన్న-దర-జతున్-వల్లాహు-తజీజున్-హకీమ్. 229. అత్తిత-లా-ఖు-మ్రతాని-ఫఇమ్-సాకుమ్-బిమత్-రూఫిన్-ఔతస్ - రీహమ్-బి-ఇహ్సానిన్-వలా-యహిల్లు-లకుమ్-అన్ - తాఖుజూ-మిమ్మా-ఆతైతుమూ-హున్న-ఇల్లా-అన్-యఖాఫా-అల్లా-యుఖీమా-హుదూ-దల్లాహి-ఫఇన్-ఖిఫ్-తుమ్-అల్లా-యుఖీమా-హుదూ దల్లాహి-ఫలా-జునాహ-అలైహిమా ఫీమఫ్-తదత్-బిహీ-తిల్క-హుదూ-దుల్లాహి ఫలాతత్-తదూహా-వమన్-యత-తద్ద-హుదూ-దల్లాహి-ఫఉలా-ఇక-హుముజ్-జాలి మూన్.



225. మీరు వృథాగా చేయు ఒట్టులను గూర్చి దేవుఁడు, మిమ్ము పట్టఁడు. కాని మీ హృదయ పూర్వకముగాఁజేయు మీ యొట్టులను గూర్చి పట్టును. దేవుఁడు క్షమించువాఁడు. సహించువాఁడు. 226. ఎవరు తమ స్త్రీలతో సంభోగింపమని ఒట్టుపెట్టుకొందురో వారికి నాలుగు నెలల గడువున్నది. ఆ పిదప వారు సంభోగించినచో దేవుఁడు క్షమించువాఁడు, దయాళువు. 227. విడిచి పెట్టుటకు పూనుకొన్నచో నిశ్చయముగా దేవుఁడు సర్వమును వినుచు నెఱుఁగుచున్నాఁడు. 228. తలాఖ్ (విడాకులు) పొందిన స్త్రీలు మూఁడు ఋతువుల వఱకు తాము వేచియుండవలెను. వారు దేవునియందును తుది దినమందును విశ్వాసముగల వారైనచో దేవుఁడు వారి గర్భములో పుట్టించిన దానిని దాఁచుట వారికి ధర్మముకాదు. వారి భర్తలు ధర్మప్రకారముగా నుండుటకు ఇష్టపడినచో మరల వారిని చేర్చుకొనుటకు అ గడువు లోపల వారి భర్తలకు హక్కుగలదు. ఎట్లు స్త్రీలపై భర్తలకు హక్కు గలదో అటులే ధర్మ ప్రకారముగా స్త్రీలకు గూడ హక్కుగలదు. పురుషులకు స్త్రీలపై ఘనతగలదు. దేవుఁడు సర్వశక్తుఁడు వివేచనాపరుఁడు. 229. తిరిగి చేర్చుకొనునట్టి తలాఖు రెండుతూర్లే, ఆ పిదప ప్రకారముగా ఆఁపుకొనవలెను. లేక మంచితనముతో వదలిపెట్టవలెను. భార్యా భర్తలిద్దఱును దేవుఁడు నియమించిన హద్దుల ననుసరింపలేరను భీతిగలిగిన తప్ప మీరు స్త్రీలకు నొసంగిన దానిని మరల తీసుకొనుట మీకు ధర్మముకాదు. మరల వారిద్దఱు దేవుని నియమముల ననుసరింపలేరను భీతి మీకుఁగలిగినచో భార్య తాను బదులిచ్చి విడుదల గావించుకొన్నచో వారిద్దఱికిని దోషము లేదు. ఇవి దేవుఁడు నియమించిన హద్దులు. వీనిని దాఁటిపోకుఁడు. ఎవరు హద్దులను మించిపోవుదురో వారే దుర్మార్గులు.

230. ఫఇన్-తల్లఖహా-ఫలా-తహిల్లు-లహూ-మిమ్-బత్-దు-హత్తా-తన్కిహ-జౌ-జన్-గైరహూ-ఫఇన్-తల్లఖహా-ఫలా-జునాహ-తలైహిమా-అయ్-యత-రాజతే-ఇన్ జన్నా-అన్ యుఖీమా-హుదూ-దల్లాహి-వతిల్క-హుదూదుల్లాహి యుబయ్యి-నుహా-లిఖౌమియ్-యత్-లమూన్. 231. వ-ఇజా-తల్-లఖ్తుమున్-నిసాఅ-ఫ-బలగ్న-అజల-హున్న-ఫఅమ్ - సికూ - హున్న - బి-మఅ్-రూఫిన్-ఔ-సర్రిహూ-హున్న-బి-మఅ్-రూఫిన్-వలాతుమ్-సికూ-హున్న-జిరా-రల్-లితత్-తదూ-వ-మన్యఫ్-అల్ జాలిక-ఫఖద్-జలమ-నఫ్ - సహూ :- వలా-తత్-తఖి-జూ-ఆయా తిల్లాహి - హుజువన్ - వజ్-కురూ-ని-అ్-మతల్లాహి-తలైకుమ్-వమా-అన్-జల-అలైకుమ్-మినల్ - కితాబి-వల్-హిక్మతి - య-ఇజు-కుమ్-బిహీ-వత్త-ఖుల్లాహ-వత్-లమూ-అన్నల్లాహ-బికుల్లి-షైఇన్-అలీమ్. 232. వ - ఇజా తల్లఖ్-తుమున్-నిసాఅ-ఫ-బలగ్న-అ-జలహున్న - ఫలా-తఅ్జులూ - హున్న -అయ్-యన్-కిహ్న-అజ్-వాజ-హున్న-ఇజా-తరా-జౌ-బైన-హుమ్-బిల్-మఅ్-రూఫి-జాలిక-యూ-తజు-బిహీ-మన్-కాన-మిన్కుమ్-యూమిను-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖిరి జాలి-కుమ్-అజ్కా-లకుమ్ వతహ్-హరు-వల్లాహు-యఅ్-లము-వఅన్తుమ్-లా-తఅ్-లమూన్.



230. మరల మూఁడవ సారి ఆస్త్రీకి తలాఖు నిచ్చినచో ఆ స్త్రీ వానిఁదప్ప నితర భర్తను పెండ్లాడువఱకు మొదటి భర్తకు ఆమె ధర్మపత్ని కానేరదు. ఆ పిదప రెండవ భర్త తలాఖు నిచ్చినచో తిరిగి ఆ యిద్దఱు దేవుని ధర్మములను అనుసరింపఁగలమని వారు దలఁచినచో వివాహముచేసికొని కలిసికొనిన వారిపై దోషము లేదు. ఇవి దేవుఁడు నియమించిన హద్దులు. వీనిని తెలిసికొనువారికి వివరించుచున్నాఁడు. 231. మీరు మీ స్త్రీలకు విడియాకులిచ్చిన పిదప వారు తమ గడవును సమీపించినచో వారిని ధర్మప్రకారముగా చేర్చుకొనుఁడు. లేదా ధర్మప్రకారముగా విడిచిపెట్టుఁడు. వారిని హింసించుటకును వారికి అన్యాయము చేయుటకును అఁపి పెట్టకుఁడు. ఎవఁడు అట్లు చేయునో అతఁడే తన నష్టము చేసికొనును. దేవుని ధర్మములను ఎగతాళిగా జేయకుఁడు. మఱియు మీపైనున్న దేవుని అనుగ్రహమును, మీకు గ్రంథమును జ్ఞానమును నొసంగి దానిచే మీకు చేయు బోధను జ్ఞప్తికిఁ దెచ్చికొనుఁడు. దేవునికి భయపడుఁడు. దేవునికి సర్వము దెలియునని దెలిసికొనుఁడు. 232. మీరు మీ స్త్రీలకు తలాఖునిచ్చిన పిదప వారు తమ గడువును ముగించి ధర్మప్రకారముగా వారే ఇష్టపడి తమ భర్తల పెండ్లాడవలెనన్న మీరు వారిని అడ్డు చేయకుఁడు. మీలో నెవరికి దేవునియందును తుది దినమందును విశ్వాసముగలదో వారికి ఈ బోధ చేయఁబడుచున్నది. ఇందు మీకు చాలా మేలును పవిత్రతయుఁ గలవు. అది దేవునికిఁ దెలియును. మీకుఁ దెలియదు.

233. వల్-వాలిదాతు-యుర్-జిత్తే-న-ఔలా-దహున్న-హే-లైని-కామిలైని-లిమన్-అరాద-అన్-యు-తిమ్మర్-రజా-తత-వతే-లల్-మౌల్వూది-లహూ-రిజ్-ఖుహున్న-వకిస్-వతుహున్న-బిల్-మత్-రూఫి-లా-తుకల్లపు-నఫ్-సున్-ఇల్లావుస్-అహా-లా తుజార్ర-వాలి-దతుమ్-బి-వలదిహా-వలా-మౌలూదుల్-లహూ బి-వలదిహీ-వఅలల్-వారిసి-మిస్లు-జాలిక-ఫఇన్-అరాదా-ఫిసాలన్-అన్-తరాజిమ్-మిన్-హుమా-వతషా-వురిన్ఫలా-జునాహ-అలై-హిమా-వఇన్ - అరత్-తుమ్-అన్-తస్-తర్-జిఉ-ఔలా-దకుమ్-ఫ-లా-జునాహ-అలైకుమ్-ఇజా-సల్లమ్ తుమ్-మా-అతైతుమ్-బిల్ - మత్-రూఫి-వత్త-ఖుల్లాహ-వత్-లమూ-అన్నల్లాహ-బిమా-తత్తే-మలూన-బసీర్. 234. వల్లజీన-యుత-వఫ్-ఫౌన-మిన్-కుమ్-వయ-జరూన-అజ్-వాజన్-యత-రబ్బస్న-బిఅన్-వుసిహిన్న-అర్-బతీత-తష్-హురివ్-వ-అష్రా-ఫ-ఇజా-బలగ్న-అజల-హున్న-ఫలా-జునాహ-తలైకుమ్ - ఫీమా - ఫఅల్న-ఫీ-అన్ -వుసిహిన్న-బిల్-మత్-రూఫి-వల్లాహ-బిమా-తత్-మలూన-ఖబీర్. 235. వలా-జునాహ-తలైకుమ్-ఫీమా-అర్రజ్-తుమ్-బిహీ-మిన్-ఖిత్-బతిన్-నిసాయి-ఔ-అక్నన్-తుమ్-ఫీ-అన్పుసి-కుమ్-తలి-మల్లాహు-అన్నకుమ్-స-తజ్కురూ-నహున్న-వలాకిల్-లా తువా-ఇదూ-హున్న-సిర్రన్-ఇల్లా-అన్-తఖూలూ-ఖౌలమ్-మత్-రూఫన్-వలా-తత్-జిమూ-డెఖ్-దతన్-నికాహి-హత్తా-యబ్ - లుగల్ - కితాబు-అజల-హూ-వత్-లమూ-అన్నల్లాహ-యత్-లము-మా-ఫీఅన్-వుసికుమ్-వహ్ జెరూహు-వత్-లమూ-అన్నల్లాహ-గఫూరున్-హలీమ్.



233. తల్లులు, పూర్తి రెండు సంవత్సరములు పాలగడువు పూర్తి చేయవలెనని కోరిన వారికి తమ చేతిబిడ్డలకు పాలియ్యవలెను. ధర్మప్రకారముగా బిడ్డ సొంతగాఁడగు తండ్రి, పాలిచ్చు స్త్రీలకు భోజనమును వస్త్రములను నియ్యవలెను. శక్తికి మించిన కష్టము ఎవ్వరికి నియ్యఁబడదు. తల్లికి ఆమె బిడ్డవలన కష్టములు కలుగఁ జేయఁగూడదు. బిడ్డ సొంతగాఁడగు తండ్రికిని తన బిడ్డవలన నష్టము కలుగఁగూడదు. ఇటులే వారసులకును విధింపఁబడినది. మరల తల్లిదండ్రులు తమ సమ్మతముతోను పరస్పర అభిప్రాయముతోను రెండు సంవత్సరములలోనే బిడ్డలపాలు వదలింప వలెనని ఇష్టపడినచో వారికెట్టి దోషము లేదు. మీరు మీ బిడ్డలకు దాది పాలిప్పింప వలెనని కోరి ధర్మప్రకారముగా నియ్యవలసినది ఇచ్చి వేసినచో మీ కెట్టి దోషములేదు. మీరు దేవునికి భయపడుఁడు. మీరు చేయునదంతయు దేవుఁడు చూచుచున్నాఁడని తెలిసి కొనుఁడు. 234. మీలో నెవరైన మృతినొంది వారు తమ భార్యలను వదలిపోయినచో అట్టి విధవలు నాలుగునెలలు పది రోజులు వేచి యుండవలెను. ఆ పిదప వారు తమ గడువు ముగించి తమ విషయమున ధర్మప్రకారముగా నేదైన చేసికొన్నచో మీపై ఎట్టి దోషము లేదు. దేవునికి మీరు చేయునదంతయు ఎఱుక. 235. స్పష్టముగాకాక మాటల ధ్వనివలన వివాహ విషయము తెలిపినను లేదా ఆ విషయము మీమనస్సులలో -దాఁచి పెట్టినను మీపై ఎట్టిదోషము లేదు. నిశ్చయముగా మీరు ఆ స్త్రీల విషయము చర్చింతురని దేవునికిఁ తెలిసియేయున్నది. కాని ధర్మప్రకారముగా నేదో యొకమాట చెప్పుట తప్ప మఱుఁగుగా వారినుండి వివాహ వాగ్దానము పుచ్చుకొనుకుఁడు. మఱియు నియమింపఁబడిన గడువు కాలము ముగియునంతవఱకు పెండ్లాడుటకు నుద్దేశింపకుఁడు. మీ హృదయములలో నున్నదంతయు దేవునికిఁతెలియును అని మీరు తెలిసికొని ఆతనికి భయపడుఁడు. నిశ్చయముగా దేవుఁడు క్షమించు వాఁడు, సహించువాఁడు అని తెలిసికొనుఁడు.

236. లా-జునాహ-తలైకుమ్-ఇన్-తల్లఖ్-తుమున్-నిసాఅ-మాలమ్-తమస్సూ-హున్న-ఔ-తఫ్రిజూ-లహున్న-ఫరీజతన్-వమత్తి-ఊహున్న-అలల్-మూసిఇ-ఖదరుహూ-వ-తలల్-ముఖ్-తిరి-ఖదరుహూ-మతా-అమ్-బిల్-మఅరూఫి-హఖ్-ఖన్-అలల్-ముహ్-సినీన్. 237. వ-ఇన్-తల్లఖ్-తుమూహున్న-మిన్ - ఖబ్లి-అన్-తమస్సూ హున్న-వఖద్-ఫరజ్తుమ్-లహున్న-ఫరీజతన్-ఫనిస్ - పు-మా-ఫరజ్తుమ్-ఇల్లా-అన్-యత్తూన-ఔ-యత్తపు-వల్లజీ-బియదిహీ-ఉఖ్దతున్-నికాహి-వ-అన్-తత్తపూ-అఖ్రబు-లిత్-తఖ్వా వలా-తన్-సవుల్-ఫజ్ల-బైనకుమ్-ఇన్నల్లాహ-బిమా-తత్-మలూన-బసీర్. 238. హా-ఫి-జూ-తలసే-సలవాతి వస్-సలాతిల్-వు-స్తా-వఖూమూ-లిల్లాహి-ఖని-తీన్. 239. ఫ-ఇన్-ఖిఫ్-తుమ్-ఫరి-జాలన్-ఔ-రుక్-బానన్-ఫ-ఇజా-అమిన్తుమ్-ఫజ్-కురుల్లాహ-కమా-తల్లమ-కుమ్-మాలమ్-తకూనూ-తత్-లమూన్. 240. వల్ల-జీన-యుత-వఫ్ - ఫౌన-మిన్ - కుమ్-వయ-జేరూన-అజ్-వాజన్ వ-సీయతల్-లి-అజ్-వా-జిహిమ్-మతా-తన్-ఇలల్-హౌలి-గైర-ఇఖ్రాజిన్-ఫఇన్-ఖరజ్న-ఫలా-జునాహ-తలైకుమ్-ఫీమా-ఫతల్న-ఫీఅన్-ఫుసి-హిన్న-మిమ్మత్-రూఫిన్-వల్లాహు-తజీ-జున్-హకీమ్. 241. వలిల్-ము-తల్ల-ఖాతి-మతా-డెమ్-బిల్-మ-త్తరూఫి-హఖ్-ఖన్-అలల్-ముత్త-ఖీన్. 242. కజా-లిక-యు-బయ్యి-నుల్లాహు-లకుమ్-ఆయా-తిహీ-లతల్ల-కుమ్-తత్-ఖిలూన్.



236. మీరు స్త్రీలను తాఁకకముందే స్త్రీల కొఱకు మహరు నియమింపక యుండి వారికి తలాఖు నిచ్చినచో మీపై ఎట్టి దోషము లేదు. వారికి ఖర్చుకు నొసంగుఁడు. ధనవంతులు తమశక్తికొలఁది మఱియు బీదవారు తమ శక్తి కొలఁది ధర్మ ప్రకారముగా ఖర్చు నియ్యవలసినది. ఇది సత్కార్యము చేయువారికి విధింపఁబడినది. 237. మీరు స్త్రీలకొఱకు మహరు నియమించి యుండి స్త్రీలను తాఁకక ముందే వారికి తలాఖునిచ్చినచో స్త్రీలు క్షమించిన లేక వివాహ సంబంధాధికారము ఎవ్వని చేతిలో నున్నదో యాతఁడు క్షమించినఁదప్ప మీరు నియమించియున్న మహరులో సగము నియ్యవలెను. మీరు క్షమించుటయే భక్తికి దగ్గఱి మార్గము. మీరు పరస్పరము ఉపకారము చేసికొనుటను మఱచి పోకుఁడు. నిశ్చయముగా దేవుఁడు మీరు చేయునదంతయు చూచుచునే యున్నాఁడు. 238. జాగ్రత్తగా అన్ని నమాజులను మధ్యనుండు నమాజును సలుపుచుండుఁడు. దేవుని యెదుట భయభక్తులతో నిలువఁబడుఁడు, 239. మరల మీకు భయమున్నచో నడచుచుఁగాని స్వారి చేయుచుఁగాని నమాజుచేయుఁడు. ఆ పిదప మీకు శాంతి లభించినచో, మీకుఁ దెలియని దానిని మీకు దేవుఁడు నేర్పినట్లు అతని స్మరింపుఁడు. 240. మీలో నెవరైన చనిపోయి వారు తమ స్త్రీలను వదలిపోయినచో ఆస్త్రీలను ఇంటి నుండి తొలఁగింపక ఒక సంవత్సరము వఱకు ఖర్చు ఇయ్యవలసినది అని మరణశాసనము గావింపవలెను. ఆ పిదప స్త్రీలు తమంతట తామే వెళ్లిపోయి తమ యాత్మల విషయమై ధర్మ కార్యము చేసికొన్నచో మీకెట్టి దోషము లేదు. దేవుఁడు సర్వశక్తుఁడు, వివేచనాపరుఁడు. 241. తలాఖు పొందిన స్త్రీలకు ధర్మప్రకారముగా ఖర్చు నియ్యవలెను. ఇది భయభక్తులు గలవారికి విధింపఁబడినది. 242. ఇటులే దేవుఁడు మీరు గ్రహించుటకై తన సూచనలను మీకు వివరముగాఁ దెలుపుచున్నాఁడు.

243. అలమ్-తర-ఇలల్ల-జీన-ఖరజూ-మిన్-దియా-రిహిమ్-వహుమ్-ఉ-లూఫున్-హేజరల్-మౌతి-ఫఖాల-లహుముల్లాహు-మూతూ-నుమ్మ-అహాయా-హుమ్-ఇన్నల్లాహ-లజూ-ఫజ్లిన్-తలన్నాసి-వలాకిన్న-అక్-సరన్నాసి-లా-యష్-కురూన్. 244. వఖాతిలూ-ఫీ-సబీ-లిల్లాహి-వత్-లమూ-అన్నల్లాహ-సమీ-డేన్-అలీమ్. 245. మన్-జల్లజీ-యుఖ్రి-జుల్లాహ-ఖర్జన్-హసనన్-ఫ-యుజా-ఇఫహూ-లహూ-అజ్-ఆఫన్-కసీ-రతన్-వల్లాహు-యఖ్-బిజు-వయబ్-సుతు-వ-ఇలైహి-తుర్-జఉన్. 246. అలమ్-తర-ఇలల్-మలఇ-మిమ్--బనీ-ఇస్రాయీల-మివ్-బత్-ది-మూసా-ఇజ్-ఖాలూ-లినబియ్యి-ల్-లహూ-ముబ్-తేన్-లనా-మలికన్-నుఖాతిల్-ఫీ-సబీ-లిల్లాహి-ఖాల-హల్-అసైతుమ్-ఇన్-కుతిబ-తలైకుముల్-ఖితాలు-అల్లా-తుఖాతిలూ-ఖాలూ-వమా-లనా-అల్లా-నుఖాతిల-ఫీ-సబీ-లిల్లాహి-వఖద్-ఉఖ్-రిజ్నా-మిన్-దియారినా-వ-అబ్నా-ఇనా-ఫలమ్మా-కుతిబ-తలైహిముల్-ఖితాలు-తవల్-లూ-ఇల్లా-ఖలీలమ్-మిన్-హుమ్, వల్లాహు-తలీముమ్-బిజ్-జాలిమీన్. 247. వఖాల-లహుమ్-నబియ్యు-హుమ్-ఇన్నల్లాహ-ఖద్-బఅస-లకుమ్-తాలూ-త-మలికన్. ఖాలూ-అన్నా-యకూను-లహుల్-ముల్కు-తలై-నా-వ-నహ్ను-అహఖ్ఖు-బిల్-ముల్కి-మిన్-హు-వలమ్-యూత-స-తమ్-మినల్-మాలి-ఖాల-ఇన్నల్లా-హస్-తఫాహు-తలై-కుమ్-వ-జాదహూ-బస్-తతన్-ఫిల్-ఇల్మి-వల్-జిస్మి-వల్లాహు-యూతీ-ముల్-కహూ-మన్-యషాఉ-వల్లాహు-వాసి-డేన్-అలీమ్.



243. మరణభీతిచేత ఇండ్లనుండి బయలు దేఱిన వేలకొలఁది జనులను నీవు చూచితివా? ఆ పిదప దేవుఁడు వారితో 'మీరు చావుఁడు' అని పలికెను. మరల వారిని సజీవులుఁగాఁ జేసెను. నిశ్చయముగా దేవుఁడు జనులను అనుగ్రహించువాఁడు. కాని అనేకులు కృతజ్ఞత చూపరు. 244. దేవుని మార్గమందు యుద్ధము చేయుఁడు, నిశ్చయముగా దేవుఁడు వినుచు నెఱుంగు చునున్నాఁడని తెలిసికొనుఁడు. 245. ఎవరు దేవునికి మంచి అప్పనిత్తురో వారికతఁడు పెక్కు రెట్లు హెచ్చించి దాని నొసంగును. దేవుఁడే తగ్గించువాఁడు, హెచ్చించువాఁడు. తుదకు మీరాతని యొద్దకే మరలవలసి యున్నది. 246. మూసా తరువాత ఇస్రాయీలియులలోని జనులు తమ ప్రవక్తతో మాకొఱకు ఒక రాజును నియమింపుము. మేము దేవుని మార్గమందు యుద్ధము చేయుదుము అని చెప్పినట్టి వారిని నీవు చూచితివా? అపుడు ప్రవక్త, మీరు యుద్ధము చేయవలెనని మీకు విధింపఁబడినచో యుద్ధము చేయక పోవుదురేమో అని చెప్పఁగా వారు 'యుద్ధము చేయక పోవుటకై మాకేమైనది. మేము మాయిండ్లనుండి మా బిడ్డల నుండి తఱుమఁబడితిమి' అని చెప్పిరి. ఆ పిదప యుద్ధము చేయవలెనని వారికి విధింపఁబడఁగ వారిలో కొందఱు తప్ప నందఱు వెనుకకు తిరిగిరి. దేవుఁడు దుర్మార్గుల నెఱుంగును. 247. వారి ప్రవక్త వారితో "నిశ్చయముగా దేవుఁడు మీ కొఱకు తాలూతును రాజుగా నియమించినాఁడు" అని చెప్పఁగా 'ఆతనికి మాపై ప్రభుత్వ మెట్లు చెల్లును, ఆతనికన్న మేమే ప్రభుత్వమునకు హక్కు గలవారము. ఆతనికి విశాలమైన ధనము లభించి యుండలేదే' అని వారు చెప్పసాగిరి, అపుడు ప్రవక్త నిశ్చయముగా దేవుఁడు మీపై ఆతని నెన్నుకొనియున్నాఁడు. ఆతనికి విశాలమైన విద్యయు దేహమును నొసంగి యున్నాఁడు. దేవుఁడు తానుకోరినవారికి తన రాజ్యమును నొసంగు చున్నాఁడు. దేవుఁడు చాలా ననుగ్రహించువాఁడు, సర్వజ్ఞుఁడు.

248. వఖాల-లహుమ్- నబియ్యుహుమ్-ఇన్న-ఆయత-ముల్కిహీ-అన్-యాతియ-కుముత్-తాబూతు-ఫీహి-సకీనతుమ్-మిర్-రబ్బికుమ్-వ-బఖియ్యా-తుమ్-మిమ్మా-తరక-ఆలు-మూసా-వ-ఆలు-హారూన తహ్మిలు-హుల్-మలా-ఇకతు-ఇన్న-ఫీజాలిక-ల-ఆయతల్ లకుమ్-ఇన్-కున్తుమ్ - మూమినీన్. 249. ఫ-లమ్మా - ఫేసల-తాలూతు-బిల్-జునూది-ఖాల-ఇన్నల్లాహ-ముబ్-తలీకుమ్-బి-నహరిన్-ఫ-మన్-ష-రిబ-మిన్హు-ఫలైస-మిన్నీ-వమల్-లమ్-యత్-అమ్హు-ఫ-ఇన్నహూ-మిన్నీ-ఇల్లా మనిగ్-తరఫ-గుర్ఫ తమ్-బియదిహీ ఫ-షరిబూ-మిన్-హు-ఇల్లా ఖలీలమ్-మిన్-హుమ్. ఫలమ్మా-జావ-జేహూ-హువ-వల్ల జీన ఆమనూ మతేహూ-ఖాలూ-లా తాఖత-లనల్-యౌమ బి-జూలూత వజు-నూదిహీ ఖాలల్-ల. జీన-యజున్నూన-అన్న-హుమ్-ముల ఖుల్లా-హి-కమ్-మిన్-ఫి-అతిన్-ఖ-లీలతిన్-గల-బత్-ఫి-అతన్-కసీ-రతమ్-బి-ఇజ్-నిల్లాహి-వల్లాహు-మ-తేస్-సాబిరీన్. 250. వలమ్మా-బరజూ-లిజా-లూత-వజునూదిహీ - ఖూలూ-రబ్బనా-అఫ్ -రిగ్- తలైనా -సబ్రన్-వసబ్బిత్-అఖ్-దామనా-వన్-సుర్నా-తలల్-ఖౌమిల్-కాఫిరీన్. 251. ఫహేజ-మూహుమ్-బి-ఇజ్-నిల్లాహి-వఖ-తల-దావూదు-జాలూత-వ-ఆ-తాహుల్లా-హుల్-ముల్క-వల్-హిక్మత-వ-తేల్ల-మహూ-మిమ్మా-యషాఉ-వలౌలా-దఫ్-ఉల్లాహి-న్నాస-బ-త్-జహు-బి-బత్-జిన్-ల-ఫస-దతిల్-అర్-జు-వలా-కిన్నల్లాహ-జూ-ఫజ్-లిన్-తలల్-ఆలమీన్. 252. తిల్క-ఆయా-తుల్లాహి-నత్-లూహా-తే-లైక-బిల్-హెఖ్-ఖి-వ-ఇన్నక-లమి-నల్-ముర్-సలీన్.



248. వారి ప్రవక్త వారితో "తాబూతు అను పెట్టెవచ్చును. అందు మీ ప్రభువు నుండి మీ మనశ్శాంతియు మూసా సంతానమును హారూను సంతానమును వదలిపెట్టిన వస్తువులును గలవు. ఆపెట్టెను దేవదూతలు తెత్తురు. మీరు విశ్వాసులేయైనచో నందు నిశ్చయముగా మీకు గొప్పసూచనయున్నది" అని చెప్పెను. 249. ఆ పిదప తాలూతు తన సైన్యమును తీసికొని బయలు దేఱి నిశ్చయముగా దేవుఁడు ఒక నదిమూలమున మిమ్ము పరీక్షించును. కావున ఎవరు దాని నీరు త్రాగుదురో వారు నావారు కారు. మఱెవరు దాని రుచిచూడరో వారు నావారు. కాని ఒక చేరెఁడు తన చేతితో పుచుకొన్నవాఁడును (నావాఁడే)" అని తాలూతు చెప్పెను. ఆ పిదప వారిలో కొందఱుదప్ప నందఱును ఆ నదినీళ్ళు కడుపారత్రాగిరి. మరల తాలూతును అతనితోఁ బాటు విశ్వాసులును ఆ నదిని దాఁటిపోఁగా 'ఈ దినము జాలూతుతోను వానిసైన్యముతోను పోరాడుటకు మాకు శక్తిలేదు' అని వారు చెప్పసాగిరి. దేవునిని దర్శింపఁగలమని నిశ్చయించినవారు దేవుని సెలవుచే కొద్దిమంది జనులు పలుమార్లు పెక్కుమంది జనులపై జయము పొందిరి. దేవుఁడు సహించువారితో నున్నాఁడు అని చెప్పిరి. 250. వారు (తాలూతు సైన్యము) జూలూతునకును అతని సైన్యమునకును నెదురు పడఁగా, ఓ మా ప్రభువా! మాకు ఓర్పు నొసంగుము. మా పాదములను స్థిరముగా నిల్పుము. అవిశ్వాసులకు విరుద్ధముగా మాకు తోడుపడుము" అని పలికిరి. 251. ఆ పిదప దేవుని సెలవుచే విశ్వాసులు జూలూతు సైన్యమును నోడించిరి. దావూదు, జాలూతును వధించెను. దేవుఁడు దావూదునకు రాజ్యమును జ్ఞానమునొసంగి తాను కోరిన దానికి ఆతనికి నేర్పెను. దేవుఁడు కొందఱిచే కొందఱిని ఓడింపనిచో లోకము నాశనమైయుండును. కాని దేవుఁడు లోకులపై చాల అనుగ్రహము గలవాఁడు. 252. ఇవన్నియు దేవుని సూచనలు. వాస్తవముగా వానిని నీకు వినిపించు చున్నాము. నిశ్చయముగా నీవు మా ప్రవక్తలలో చేరినవాఁడవు.

253. తిల్-కర్-రుసులు-ఫజ్-జేల్‌నా-బత్-జే-హుమ్-అలా-బత్‌జిన్-మిన్-హుమ్-మన్-కల్ల-మల్లాహు-వ-రఫత-బ-త్-జహుమ్-దరజా-తిన్-వ-ఆ-తైనా-ఈసబ్న-మర్-య-మల్-బయ్యి-నాతి-వ-అయ్యద్ నా-హు-బిరూహిల్-ఖుదుసి-వలౌ-షా-అల్లాహు-మఖ్-తత-లల్ల-జీన-మిమ్‌బత్-ది-హిమ్-మిమ్-బ-త్-ది-మాజా-అత్-హుముల్ - బయ్యినాతు-వలా-కినిఖ్ -తలపూ-ఫ - మిన్ -హుమ్-మన్-ఆమన-వ-మిన్-హుమ్-మన్-కఫర-వలౌ-షా-అల్లాహు-మఖ్-త-తలూ-వలా-కిన్నల్లాహ-యఫ్-అలు-మా-యురీద్. 254. యా-అయ్యు-హల్ల-జీన-ఆమనూ-అన్-ఫి-ఖూ-మిమ్మా-రజఖ్నా-కుమ్-మిన్-ఖబ్లి-అన్-యాతియ-యౌముల్-లా-బై-ఉన్-ఫీహి-వలా-ఖుల్లతున్-వలా-షఫా-అతున్-వల్-కాఫి రూన-హుముజ్-జాలిమూన్. 255. అల్లాహు-లా-ఇలాహ-ఇల్లా-హువల్-హయ్యుల్-ఖయ్యాము-లా-తాఖు-జుహూ-సినతున్-వలా-నౌమున్-లహూ-మాఫిస్-సమా-వాతి-వమా-ఫిల్-అర్జి-మన్ జల్ల-జీ-యష్. ఫ ఉ-ఇన్దహూ-ఇల్లా-బిఇ-జ్నీహీ-యతీలము-మాబైన ఐదీ-హిమ్-వమా-ఖల్ఫ-హుమ్-వలా-యు హీ -తూన-బిషై-ఇమ్-మిన్-ఇల్మిహీ-ఇల్లా-బిమా-షాఅ-వసిఅ-కుర్-సియ్యు-హుస్-సమా-వాతి-వల్-అర్-జ-వలా-యఉదుహూ-హిఫ్-జుహుమా-వహు-వల్-తలియ్యుల్-అజీమ్. 256. లా-ఇక్రాహ-ఫిద్-దీని-ఖత్-త-బయ్యనర్-రుష్దు-మినల్-గయ్యి-ఫ-మన్-యక్ఫుర్-బిత్తాగూతి-వ-యూమిమ్-బిల్లాహి-ఫఖ-దిస్-తమ్-సక-బిల్-ఉర్ వతిల్-వుస్ఖా-లన్-ఫిసామ-లహా-వల్లాహు-సమీ-ఉన్-తలీమ్



253. ప్రవక్తలలో కొందఱికి కొందఱిపై ఘనత నొసంగితిమి. వీరిలో కొందఱితో దేవుఁడు సంభాషించెను. కొందఱి పదవులను హెచ్చించెను. మేము మర్యము కుమారుఁడగు ఈసాకు స్పష్టమైన సూచనల నొసంగి ఆతనికి పరిశుద్ధాత్మ (జిబ్రాయీలు)సహాయము నొసంగితిమి. ఈ ప్రవక్తల తరువాత వచ్చిన ప్రజలు వారికి స్పష్టమైన దేవునాజ్ఞలు వచ్చిన తరువాత దేవుఁడు ఇష్టపడియుండినచో వారు కలహింపక యుండి యుందురు. కాని వారు వేఱు వేఱు అయిపోయిరి. వారిలో కొందఱు విశ్వసించిరి. మఱికొందఱు విశ్వసింపక పోయిరి. దేవుఁడు కోరినచో వారు కలహింపక యుండి యుందురు. కాని దేవుఁడు తాను కోరునది చేయును. 254. ఓ విశ్వాసులారా! బేరముగాని, స్నేహముగాని, సిఫారసుగాని పనికిరాని దినము రాకమునుపే, మేము మీకు నొసంగి యున్న దాని నుండి ఖర్చు (దానము) చేయుఁడు. అవిశ్వాసులే అన్యాయము చేయువారు. 255. అల్లాహ్‌దప్ప మఱొకఁడు దేవుఁడు లేఁడు. ఆతఁడు శాశ్వతుఁడు, సర్వమును కాపాడు వాఁడు. ఆతనికి తూఁగుగాని నిద్రగాని పట్టదు. ఆకాశములలోను భూమిలోనున్న సమస్తము ఆతనిదే, ఆతని సెలవులేక, ఎవరు ఆతనియొద్ద సిఫారసు చేయఁగలరు! ఆతఁడు మానవులకు ముందు రానున్నదియు వారికి పూర్వము గడచినదియు సమస్తమెఱుంగును. దేవునికిఁదెలియు విషయములలో తానుకోరి తెలిపినదిదప్ప నితరము గ్రహింపఁజాలరు. ఆతని సింహాసనము ఆకాశములను భూమిని వ్యాపించియున్నది. ఆరెంటిని కాపాడుట దేవునికి కష్టము కాదు. మఱియు నాతఁడే సర్వాధికుఁడు గొప్పవాఁడు. 256. మతము విషయమున బలాత్కారము లేదు. నిశ్చయముగా సన్మార్గమును దుర్మార్గమును వేఱుపడియున్నవి. కావున ఎవరు దారికొట్టు సైతానును తిరస్కరించి దేవుని విశ్వసింతురో వారు గట్టి కడియమును పట్టినవారు. అది తెగునదికాదు. దేవుఁడు సర్వము వినుచు నెఱుంగుచున్నాఁడు.

257. అల్లాహు-వలియ్యుల్ల-జీన - ఆమానూ-యుఖ్-రిజుహుమ్-మినజ్-జులుమాతి-ఇలన్నూరి-వల్ల-జీన-కఫరూ-ఔ-లియా-ఉహు-ముత్తాగూతు యుఖ్రి-జూన-హుమ్-మినన్నూరి-ఇలజ్-జులు-మాతి ఉలాఇక -తస్-హాబున్నారి-హుమ్-ఫీహా-ఖాలిదూన్. 258. అలమ్ - తర - ఇలల్ - లజీ-హాజ్జ-ఇబ్రాహీమ-ఫీ-రబ్బిహీ - అన్ - ఆతా-హుల్లా-హుల్-ముల్క-ఇజ్-ఖాల-ఇబ్రా-హీము రబ్బి-యల్లజీ-యుహ్యీ-వయు-మీతు-ఖాల-అనా-ఉహ్యీ-వ-ఉమీతు-ఖాల-ఇబ్రా-హీము-ఫ-ఇన్నల్లాహ-యాతీ-బిష్-షమ్సి-మినల్-మష్‌రిఖి-ఫాతి-బిహా-మినల్-మగ్-రిబి-ఫ-బుహి-తల్లజీ-కఫర్, వల్లాహు-లాయహ్దిల్-ఖౌమజ్-జాలిమీన్. 259. ఔ - కల్లజీ - మర్ర-అలా-ఖర్యతిన్-వహియ-ఖావి-యతున్-అలా-ఉరూ-షిహా-ఖాల-అన్నా-యుహ్-యీ-హా-జీ-హిల్లాహు-బ-ద-మౌతిహా-ఫఅమా-త-హుల్లాహు-మి-అత-ఆమిన్-సుమ్మ-బఅసహూ-ఖాల-కమ్-లబిస్త-ఖాల-లబిస్తు-యౌమన్-ఔ-బఅజ-యౌమిన్-ఖాల-బల్-లబిస్త-మిఅత-ఆమిన్-ఫన్‌జుర్-ఇలా-తఆ-మికా-వషరా-బిక-లమ్‌యతసన్నహ్-వన్-జుర్-ఇలా-హి-మారిక-వలి-నజ్-అలక-ఆయతల్-లిన్నాసి-వన్-జుర్-ఇలల్-ఇజామి-కైఫ-నున్-షిజుహా-సుమ్మ-నక్సూహా-లహ్మన్-ఫలమ్మా-తబయ్యన-లహూ-ఖాల-అఅ-లము-అన్నల్లాహ-అలా-కుల్లి-షైఇన్-ఖదీర్.


تلك الرسل ٣ ٤٣ البقرة ٢

اَللّٰهُ وَلِيُّ الَّذِيْنَ اٰمَنُوْا يُخْرِجُهُمْ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ؕ
وَالَّذِيْنَ كَفَرُوْٓا اَوْلِيٰٓـئُهُمُ الطَّاغُوْتُ يُخْرِجُوْنَهُمْ مِّنَ النُّوْرِ
اِلَى الظُّلُمٰتِ ؕ اُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ۝ ع
اَلَمْ تَرَ اِلَى الَّذِيْ حَآجَّ اِبْرٰهٖمَ فِيْ رَبِّهٖٓ اَنْ اٰتٰىهُ اللّٰهُ
الْمُلْكَ اِذْ قَالَ اِبْرٰهٖمُ رَبِّيَ الَّذِيْ يُحْيٖ وَيُمِيْتُ ۙ قَالَ اَنَا
اُحْيٖ وَاُمِيْتُ ؕ قَالَ اِبْرٰهٖمُ فَاِنَّ اللّٰهَ يَاْتِيْ بِالشَّمْسِ مِنَ
الْمَشْرِقِ فَاْتِ بِهَا مِنَ الْمَغْرِبِ فَبُهِتَ الَّذِيْ كَفَرَ ؕ وَاللّٰهُ
لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝ ۙ اَوْ كَالَّذِيْ مَرَّ عَلٰى قَرْيَةٍ وَّ
هِيَ خَاوِيَةٌ عَلٰى عُرُوْشِهَا ۚ قَالَ اَنّٰى يُحْيٖ هٰذِهِ اللّٰهُ بَعْدَ
مَوْتِهَا ۚ فَاَمَاتَهُ اللّٰهُ مِائَةَ عَامٍ ثُمَّ بَعَثَهٗ ؕ قَالَ كَمْ لَبِثْتَ ؕ
قَالَ لَبِثْتُ يَوْمًا اَوْ بَعْضَ يَوْمٍ ؕ قَالَ بَلْ لَّبِثْتَ مِائَةَ
عَامٍ فَانْظُرْ اِلٰى طَعَامِكَ وَشَرَابِكَ لَمْ يَتَسَنَّهْ ۚ وَانْظُرْ
اِلٰى حِمَارِكَ وَلِنَجْعَلَكَ اٰيَةً لِّلنَّاسِ ۚ وَانْظُرْ اِلَى
الْعِظَامِ كَيْفَ نُنْشِزُهَا ثُمَّ نَكْسُوْهَا لَحْمًا ؕ فَلَمَّا تَبَيَّنَ
لَهٗ ۙ قَالَ اَعْلَمُ اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝

منزل ١

257. దేవుఁడు విశ్వసించిన వారికి సహాయుఁడు. అతఁడు వారిని చీఁకటిలో నుండి వెలుతురులోనికిఁ దెచ్చును. విశ్వసింపని వారికి స్నేహితులు సైతానులు, వారు అవిశ్వాసులను వెలుతురులోనుండి చీఁకటిలోనికిఁ దీసికొనిపోవుచున్నారు. వారే నరకనివాసులు. అందు వారు చిరకాలముందురు. 258. ఏమి? దేవుఁడు (నమ్రూదునకు) రాజ్యము నొసంగినందుచే ఇబ్రాహీముతో ఆతని ప్రభువు విషయము వాదించిన వానిని నీవు చూడలేదా? ఇబ్రాహీము, నా ప్రభువు బ్రతుకునిచ్చు వాఁడు. చంపువాఁడు అని చెప్పినపుడు. వాఁడు నేను బ్రతుకు నిచ్చుచు చంపుచున్నానని చెప్పఁగా ఇబ్రాహీము, దేవుఁడు సూర్యుని తూర్పు నుండి ఉదయింపఁ జేయుచున్నాఁడు.కావున నీవు సూర్యుని పడమటి నుండి ఉదయింపఁజేయుము అని చెప్పఁగా వాఁడు బిత్తరపోయి ఎట్టియుత్తరము నియ్యఁజాలకపోయెను. దేవుఁడు దుష్టులకు సన్మార్గము చూపఁడు. 259. కప్పులుకూలి నాశమైయుండిన పురముమీఁదుగా పోయినట్టి యాతనిని నీవు చూడలేదా? ఆతఁడు, 'దీని చావు పిదప దీనికి దేవుఁడెట్లు జీవము పోయును" అనెను. ఆ పిదప దేవుఁడు అతనిని నూఱు సంవత్సరములవఱకు మృతునిఁగాఁజేసెను. తిరిగి యాతనిని లేపి నీవు ఎంత సేపుంటివి అని దేవుఁడడుగఁగా, "నేను ఒక దినమో లేక ఒక దినముకన్న తక్కువకాలమో యుంటి"నని చెప్పఁగా దేవుఁడు "లేదు లేదు, నీవు నూఱు సంవత్సరములుంటివి, నీ యన్న పానములను చూడుము. అవి క్రుళ్ళ లేదు. మఱియు గాడిదను చూడుము. మేము ప్రజలకొఱకు నిన్ను దృష్టాంతముగాఁ జేయదలంచితిమి. గాడిద యెముకలు చూడుము. ఎట్లు వాని నుద్ధరించి కలిపి తిరిగి వానిపై మాంసమును కప్పుచున్నామో" అని చెప్పెను. ఆ పిదప అతనికి విషయము స్పష్టపడఁగా నిశ్చయముగా దేవుఁడు సర్వశక్తులు గలవాఁడని యెఱుంగుదునని చెప్పసాగెను.

260. వ-ఇజ్-ఖాల-ఇబ్రాహీము-రబ్బి-అరినీ-కైఫ-తుహ్-యిల్-మౌతా-ఖాల-అవలమ్-తూమిన్-ఖాల-బలా-వలాకిల్-లియత్ - మయిన్న-ఖల్బీ-ఖాల-ఫ-ఖుజ్-అర్-బఅ-తమ్-మినత్-తైరి-ఫ-సుర్ - హున్న-ఇలైక-సుమ్మజ్-తల్-తలా-కుల్లి-జబలిమ్-మిన్-హున్న-జుజ్-అన్-సుమ్మద్-డే-హున్న-యాతీనక-సత్-యన్-వత్-లమ్-అన్నల్లాహ-తజీజున్-హకీమ్. 261. మసలుల్-లజీన-యున్-ఫిఖూన-అమ్-వాల-హుమ్-ఫీ-సబీ-లిల్లాహి-కమసలి-హబ్బ-తిన్-అం బతత్ సబ్ తే-సనా-బిల-ఫీ-కుల్లి-సుంబు - లతిమ్-మిఅతు-హబ్బతిన్-వల్లాహు-యుజా-ఇఫు-లిమన్-యషాఉ-వల్లాహు-వాసి-ఉన్-అలీమ్. 262. అల్ల-జీన-యున్-ఫిఖూన-అమ్వా-లహుమ్-ఫీ-సబీ-లిల్లాహి సుమ్మ-లాయుత్-బిఊన-మా-అన్-ఫఖూ-మన్నన్-వలాఅజల్ లహుమ్-అజ్-రుహుమ్-ఇన్ద-రబ్బి-హిమ్-వలా-ఖౌఫున్-అలైహిమ్ వలాహుమ్-యహ్-జనూన్. 263. ఖౌలుమ్-మత్-రూఫున్-వ-మగ్-ఫిరతున్-ఖైరుమ్-మిన్-సదఖతిన్ -యత్-బఉహా-అజేన్-వల్లాహు-గనియ్యున్-హలీమ్. 264. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-లా-తుబ్-తేలూ-సదఖాతి-కుమ్-బిల్-మన్ని-వల్-అజా-కల్లజీ-యున్-ఫిఖు-మాలహూ-రిఆ-అన్నాసి-వలాయూమిను-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖిరి-ఫ-మసలుహూ-కమ-సలి-సఫ్-వానిన్-తలైహి-తురాబున్-ఫ-అసా-బహూ-వాబిలున్-ఫ-తర-కహూ-సల్-దన్-లాయఖ్-ది-రూన-తలా-మైఇమ్-మిమ్మా-కనబూ-వల్లాహు-లాయహ్-దిల్-ఖౌమల్-కాఫి-రీన్.



260. ఇబ్రాహీము, ఓ నా ప్రభువా! మృతులను నీ వెట్లు సజీవులుగాఁ జేయుదువో నాకు చూపుము అని చెప్పినపుడు దేవుఁడు ఏమి? నీవు నమ్మలేదా అని చెప్పఁగా 'ఎందుకు లేదు' (నేను నమ్మితిని) కాని నా మనశ్శాంతి గలుగుటకు (అడిగితిని) అని చెప్పెను. అపుడు దేవుఁడు నీవు నాలుగు పక్షులను పట్టుకొని వానిని నీతో మరపింపుము. ఆ పిదప వానిని తునుకలుగాఁజేసి వాని యొక్కొక్క తునుకను ఒక్కొక్క కొండపై పెట్టి తిరిగి వానిని పిలువుము. అవి నీ యొద్దకు పరుగెత్తుచు వచ్చును" అని పలికెను. నిశ్చయముగా దేవుఁడు సర్వ శక్తుఁడును వివేచనాపరుఁడును అని తెలిసి కొనుము. 261. దేవుని మార్గమందు తమ ధనమును ఖర్చుచేయువారి పోలిక, ఒక్కొక్క విత్తనము నుండి యేడు వెన్నులు పుట్టి ప్రతి వెన్నులో నూఱేసి గింజలు గలిగిన దానివలెనున్నది. దేవుడు తాను కోరిన వారికి హెచ్చుగా నొసంగును. దేవుఁడు అమితముగా ననుగ్రహించువాఁడు సర్వజ్ఞుఁడు. 262. ఎవరు తమ ధనమును దేవుని మార్గమందు ఖర్చు చేసి దాని తరువాత తమ యుపకారము నెన్నక, కష్టపెట్టక యుందురో వారికి తమ ప్రభువునొద్ద పుణ్యము లభించును. వారు భయముగాని దుఃఖముగాని పొందరు. 263. దానము చేసిన పిదప కష్టపెట్టుట కంటె మంచిమాట పలుకుటయును, క్షమించుటయును మేలు, దేవుఁడు నిర్లక్ష్యమును, సహనమును గలవాఁడు. 264. ఓ విశ్వాసులారా! లోకుల మెప్పునకు తన ధనమును ఖర్చుచేయుచు దేవునియందును తుది దినమునందును విశ్వాసము లేని వానివలె, మీరు చేసిన మేలును చెప్పికొని కష్టములు పెట్టి మీ దానములను వ్యర్థపఱచుకొనకుఁడు, వానిపోలిక, కొద్దిగా మన్నుగల నున్నని బండపై గొప్పవర్షము కురిసి దానిని నున్నగా వదలినట్లున్నది. ఇట్టివారు తాము చేసిన దాని ఫలితము నొందఁజాలరు. దేవుఁడు అవిశ్వాసులకు సన్మార్గము చూపఁడు.

265. వ-మస-లుల్ల-జీన-యున్-ఫిఖూన-అమ్-వాల-హుముబ్-తిగాఅ-మర్‌జా-తిల్లా-హి వతస్-బీతమ్-మిన్-అన్-ఫుసి-హిమ్-కమసలి-జన్న-తిమ్-బి-రబ్వతిన్-అసా-బహా-వాబిలున్-ఫఆ-తత్-ఉకులహా-జి-త్-పైని-ఫఇల్-లమ్-యుసీబ్‌హా-వాబిలున్-ఫ-తల్లున్-వల్లాహు-బిమా-తత్-మలూన-బసీర్. 266. అ-యవద్దు-అహ-దుకుమ్-అన్-తకూన-లహూ-జన్నతుమ్-మిన్-నఖీలిన్-వ-అత్-నాబిన్-తజ్రీ-మిన్-తహ్‌తి-హల్-అన్-హారు-లహూ ఫీహా-మిమ్-కుల్లిస్ సమరాతి వఅసా బహుల్ కిబరు వలహూ-జుర్రీయ-తున్-జు-అఫాఉ-ఫ-అసా-బహా-ఇ-త్సారున్-ఫీహి-నారున్-ఫహ్-తర-ఖత్-క-జాలిక-యు-బయ్యి-నుల్లాహు-లకు-ముల్-ఆ-యాతి-ల-తల్లకుమ్-తత-ఫక్కరూన్. 267. యాఅయ్యు-హల్లజీన-ఆమనూ-అన్-ఫిఖూ-మిన్ తయ్యిబాతి-మాకసబ్‌తుమ్ వమిమ్మా-అఖ్-రజ్నా - లకుమ్-మినల్-అర్‌జి-వలా-తయమ్మ-ముల్-ఖబీస మిన్‌హు-తున్-ఫిఖూన-వలస్తుమ్-బి-ఆఖిజీ-హి-ఇల్లా-అన్-తుగ్-మిజూ ఫీహి-వత్-లమూ-అన్నల్లాహ-గ-నియ్యున్-హమీద్. 268. అష్-పైతాను-య-ఇదుకు-ముల్-ఫఖ్‌ర-వయా-ముర్‌కుమ్-బిల్-ఫహ్ షాఇ-వల్లాహు-మఇదు-కుమ్-మగ్-ఫిరతమ్-మిన్‌హు వఫజ్-లన్-వల్లాహు-వాసి-ఉన్-అలీమ్. 269. యూతిల్-హిక్మత-మన్-యషాఉ-వమన్-యూతల్-హిక్మత-ఫఖద్-ఊతియ-ఖైరన్ కసీరన్-వమా-యజ్-జెక్కరు-ఇల్లా-ఉలుల్-అల్బాబ్.



265. దేవుని ప్రీతి పడయుటకును, తమ యాత్మలస్థిరత్వమునకును తమ ధనమును ఖర్చు చేయువారి పోలిక, మిట్టభూమిపైనున్న ఒక తోటవలె నున్నది. దానిపై గొప్పవర్షము కరిసియది రెండింతల ఫలము నిచ్చెను. దానిపై గొప్పవర్షము కురియనిచో సోనచాలును. 266. ఏమీ మీలో నెవ్వరికైన ఖర్జూరమును ద్రాక్షయుఁగల తోఁటయుండి యందు కాలువలు ప్రవహించుచు సర్వవిధముల ఫలము లభించుచుండి ఆతనికి ముసలితనమును గలిగి బలహీనులగు బిడ్డలుండ, ఆ తోఁటపై అగ్నిగల సుడిగాలి వీచి యది కాలిపోవుటను మీలో నెవ్వఁడైన ఇష్టపడునా? మీరు యోచించుటకై ఇట్లు స్పష్టముగా దేవుఁడు తన సూచనలను మీకుఁ దెలుపు చున్నాఁడు. 267. ఓ విశ్వాసులారా! మీరు సంపాదించిన దాని నుండి పవిత్రమైన దానిని, మేము మీ కొఱకు భూమి నుండి ఉత్పత్తి చేసిన వానినుండి ఖర్చుచేయుఁడు. మఱి మీరు చెడ్డ వస్తువులనే ఖర్చు చేయుట కుద్దేశించపకుఁడు, మీరైనచో అట్టిదానిని కన్నులు మూసికొనిగాని తీసికొనరు. దేవుఁడు లక్ష్యముచేయనివాఁడనియు స్తవనీయుఁడనియు దెలిసికొనుఁడు. 268. సైతాను మీకు దారిద్ర్యము గలుగునని పలుకుచు నీచ కార్యములను చేయుటకు ప్రోత్సాహ పఱచును. దేవుఁడు తాను క్షమింతుననియు, అనుగ్రహింతుననియు వాగ్దానము చేయుచున్నాఁడు. దేవుఁడు చాలా అనుగ్రహించువాఁడు. సర్వజ్ఞుఁడు. 269. తాను కోరిన వారికి జ్ఞానము నొసంగుచున్నాఁడు. ఎవ్వనికి జ్ఞానము లభించునో వానికి గొప్పమేలు లభించుచున్నది. బుద్ధిమంతులే బోధను గ్రహించువారు.

270. వ-మా-అన్-ఫఖ్‌తుమ్-మిన్-నఫ-ఖతిన్-ఔ-న
నజర్‌తుమ్-మిన్-నజ్-రిన్-ఫ-ఇన్నల్లాహ-యత్‌-లముహూ-
వమా-లిజ్‌జా-లిమీన-మిన్-అన్‌సార్. 271. ఇన్-తుబ్-
దుస్-సద-ఖాతి-ఫని-ఇమ్మా-హియ-వ-ఇన్-తుఖ్-ఫూహా-
వతూ-తూహల్-పు-ఖరాఅ-ఫహువ-ఖైరుల్-లకుమ్-వ-
యుకఫ్-ఫిరు-అన్-కుమ్-మిన్-సయ్యి-ఆతి-కుమ్-
వల్లాహు-బిమా-తత్-మలూన-ఖబీర్. 272. లైస-తలైక-
హుదా-హుమ్-వలా-కిన్నల్లాహ-యహ్‌దీ-మన్-యషాఉ-
వమా-తున్-ఫిఖూ-మిన్-ఖైరిన్-ఫలి-అన్-ఫుసికుమ్-
వమా-తున్-ఫిఖూన-ఇల్లబ్-తిగాఅ-వజ్-హిల్లాహి-వమా-
తున్-ఫిఖూ-మిన్-ఖైరిన్-యువఫ్ఫ-ఇలైకుమ్-వఅన్తుమ్-
లాతుజ్-లమూన్. 273. లిల్-ఫుఖరా-ఇల్ల-జీన-
ఉహ్‌సిరూ-ఫీసబీ-లిల్లాహి-లాయస్-తతీ-ఊన-జర్బన్-
ఫిల్-అర్-జి-యహ్-సబుహుముల్-జాహిలు-అగ్-
నియాఅ-మినత్-త-అఫ్-ఫుఫి-తత్-రిపు-హుమ్-బి-సీ-
మాహుమ్-లాయస్-అలూనన్నాస-ఇల్-హాఫన్-వమా-
తున్-ఫిఖూ-మిన్ -ఖైరిన్-ఫ-ఇన్నల్లాహ-బిహీ-అలీమ్.
274. అల్ల-జీన-యున్-ఫిఖూన-అమ్వా-లహుమ్-బిల్-
లైలి-వన్-నహారి-సిర్రన్-వ-అలా-నియతన్-ఫ-లహుమ్-
అజ్‌రు-హుమ్-ఇన్ద-రబ్బిహిమ్-వలా-ఖౌఫున్-అలైహిమ్-
వలా-హుమ్-యహ్-జనూన్.



270. మీరు ఏ దానము చేసినను లేక ఏ మ్రొక్కు బడి చేసినను అది దేవునికి నిశ్చయముగాఁదెలియును. దుర్మార్గులకు నెవరును సహాయులు లేరు. 271. మీరు దానములను బహిరంగముగా చేసినను అది మంచిదియే. గుప్తముగా దానము నిఱుపేదలకు చేసిన అది మీకు చాలమేలే, దేవుఁడు మీ కొన్ని పాపములనుపోఁగొట్టును. మఱియు మీరు చేయు కర్మలు దేవునికి బాగుగా నెఱుకయే. 272. వారిని సన్మార్గమునకుఁ దెచ్చుట నీ పనికాదు. కాని దేవుఁడు తాను కోరిన వారిని సన్మార్గమునకుఁదెచ్చును. మీరు ఖర్చు (దానము) చేయు ధనము మీ కొఱకే. మీరు ఖర్చు చేయునది దేవుని ప్రీతి పడయుటకై యుండవలెను. మీరు చేయు దానము లన్నిటి ఫలితము పూర్తిగా మీకు లభించును. మీపై ఎట్టి అన్యాయము జరుగదు. 273. దేవుని మార్గమందు చిక్కుపడి సంపాదన కొఱకు దేశసంచారము చేయలేని వారికి దానము చేయవలెను. వారి విషయము తెలియనివారు, వారు భిక్షము నడుగక పోవుటచే వారిని ధనవంతులని భావింతురు, అట్టివారి ముఖములను నీవు చూచి దెలిసికొందువు. వారు ప్రజలను పీడించుచు నడుగరు. మీరు ఏ దానము చేయుదురో నిశ్చయముగా అది దేవునికిఁ దెలియును. 274. ఎవరు తమ ధనమును దేవుని మార్గమందు రేయింబవళ్లు గుప్తముగాను వెల్లడిగాను ఖర్చు చేయుదురో, వారికి తమ ప్రభువునొద్ద ఫలితమున్నది. వారికెట్టి భయముగాని దుఃఖముగాని గలుగదు.

275. అల్ల-జీన-యా-కులూ-నర్-రిబా-లాయఖూ-మూన-ఇల్లా-కమా-యఖూముల్-లజీ-యత-ఖబ్బతు-హుష్-షైతాను-మినల్-మస్సి-జాలిక-బి-అన్న-హుమ్-ఖాలూ-ఇన్నమల్-బైఉ-మిస్-లుర్-రిబా-వ-అహల్-లల్లాహుల్-బైఅ-వ-హర్రమర్-రిబా-ఫ-మన్-జా-అహూ-మౌ-ఇజ-తుమ్-మిర్-రబ్బిహీ-ఫన్-తహా-ఫలహూ-మా-సలఫ్-వ-అమ్-రుహూ-ఇల-ల్లాహి-వమన్-ఆద-ఫ-ఉలా-ఇక-అస్-హాబున్నారి-హుమ్-ఫీహా-ఖాలి-దూన్. 276. యమ్హ-ఖుల్లాహుర్-రిబా-వయుర్-బిస్-నదఖాతి-వల్లాహు-లాయు-హిబ్బు- కుల్ల-కఫ్ఫా-రిన్-అసీమ్. 277. ఇన్నల్లజీన-ఆమనూ-వ-అ-మిలుస్-సాలిహాతి-వ-అఖా-మున్-నలాత-వ-ఆత-ఉజూ-జకాత-లహుమ్-అజ్-రుహుమ్-ఇన్-రబ్బి-హిమ్-వలా-ఖౌఫున్-అలై-హిమ్-వలాహుమ్-యహ్-జనూన్. 278. యా-అయ్యు-హల్ల-జీన-ఆమనుత్త-ఖుల్లాహ-వజేరూ-మా-బ-ఖీయ-మినర్-రిబా-ఇన్-కున్తుమ్-మూమినీన్. 279. ఫ-ఇల్-లమ్-తఫ్-అలూ-ఫా-జేనూ-బి-హర్బిమ్-మినల్లా-హి-వ-రసూ-లిహీ-వఇన్-తుబ్తుమ్-ఫలకుమ్-రు-ఊసు-అమ్వా లికుమ్-లాతజ్-లి-మూన-వలా-తుజ్-లమూన్. 280. వ-ఇన్-కాన-జూ-ఉస్-రతిన్-ఫన జిరతున్-ఇలా-మైసరతిన్-వ-అన్-తసద్దఖూ-ఖైరుల్-లకుమ్-ఇన్ కున్తుమ్-తతే-లమూన్. 281. వత్తఖూ-యౌమన్-తుర్-జ-ఉన-ఫీహి-ఇలల్లాహి-సుమ్మ-తువఫ్ఫా-కుల్లు-నఫ్సిమ్-మా-కసబత్-వ-హుమ్-లాయుజ్-లమూన్.



275. వడ్డిని అనుభవించువారు సైతానుపట్టి పిచ్చి చేష్టలు చేయువారివలె నిలుతురు. ఇది వారు (వడ్డి పుచ్చుకొనువారు) వర్తకము కూడ వడ్డివంటిదే అని చెప్పినందులకు నగును. దేవుఁడు వర్తకమును ధర్మమైనదిగాఁ జేసెను. మఱియు వడ్డిని నిషేధించెను. కావున ఎవనికి తన ప్రభువు నుండి బోధ గలిగిన పిదప వడ్డి వ్యాపారము మానుకొనునో దానికి పూర్వము పుచ్చుకొన్నది వానిదే. వానిఁగూర్చి తీర్పు దేవుని యొద్ద నున్నది. ఎవరు తిరిగి వడ్డిపుచ్చుకొందురో వారే నరక నివాసులు. అందు వారు చిరకాలముందురు. 276. దేవుఁడు వడ్డిని నశింపఁజేయును. దానములను హెచ్చించును. (వృద్ధిచేయును.) కృతఘ్నులును పాపులును అగునట్టి వారిని దేవుఁడు ప్రేమింపఁడు. 277. విశ్వసించి సత్కార్యములు చేయువారికి తమ ప్రభువునొద్ద ఫలితమున్నది. వారికి భయముగాని దుఃఖముగాని యుండనేరదు. 278. ఓ విశ్వాసులారా! దేవునికి భయపడుఁడు. మీరు విశ్వాసులైనచో నిలువయున్న వడ్డిని విడిచిపెట్టుఁడు. 279. మీరు వడ్డి విడిచి పెట్టనిచో దేవునితోను, ఆతని ప్రవక్తతోను మీరు యుద్ధము చేయుటకు సిద్ధపడుఁడు. మీరు (మానుకొని) క్షమాపణ కోరినచో మీ మూలధనము మీకున్నది. మీరు ఎవ్వరియెడను అన్యాయము చేయకుఁడు. మీకు అన్యాయము జరుగనేరదు. 280. అప్పు పుచ్చుకొన్నవాఁడు బీద వాఁడైనచో సంపద సౌకర్యము గలుగునంతవఱకు గడువు నియ్యవలెను. మీకుఁ దెలిసినచో క్షమించి దానముగ వదలిపెట్టుట మేలు. 281. మీరు దేవుని యొద్దకు రప్పింపఁబడి, యొక్కొక్కనికి తాను చేసిన కర్మల ఫలితము సంపూర్ణముగా నొసంగఁబడి, ఎట్టి అన్యాయము జరుగని దినమునకు భయపడుఁడు.

7

282. యా-అయ్యు-హల్ల-జీన-ఆ-మనూ-ఇజా-తదా-యన్తుమ్-బి-దైనిన్-ఇలా-అజ-లిమ్-ముసమ్మన్-ఫక్తు-బూహు-వల్-యక్తుబ్-బైన-కుమ్-కాతిబుమ్-బిల్-తద్‌లి-వలా-యాబ-కాతి-బున్-అన్-యక్‌తుబ-కమా-తల్లమ-హుల్లాహు-ఫల్-యక్-తుబ్-వల్-యుమ్-లిలిల్ల-జీ-తలై-హిల్-హఖ్-ఖు-వల్-యత్త-ఖిల్లా-హ-రబ్బహూ-వలా-యబ్-ఖస్-మిన్-హు-షైఆ-ఫఇన్-కానల్ల-జీ-అలై-హిల్-హఖ్‌ఖు-సఫీ-హన్-ఔ-జ-ఈ-ఫన్-ఔ-లా-యస్-తతీడ-అన్-యుమిల్ల-హువ-ఫల్-యుమ్-లిల్-వలియ్యుహూ-బిల్ తద్‌లి-వస్ తష్-హిదూ-షహీదైని మిర్ రిజాలికుమ్ ఫ ఇల్ లమ్-యకూనా-రజులైని-ఫ-రజులున్ వమ్-ర-అతాని-మిమ్మన్-తర్-జౌన మినష్-షుహదాఇ-అన్-త-జిల్ల-ఇహ్‌దాహుమా-ఫ తు-జెక్కిర-ఇహ్-దాహుమల్-ఉఖ్‌రా. వలా-యాబష్-షుహ-దాఉ-ఇజా-మా-దు-డూ-వలా-తస్-అమూ-అన్ తక్-తుబూహు-సగీరన్-ఔ-కబీరన్-ఇలా-అజ-లిహీ-జాలి-కుమ్-అఖ్-సతు-ఇన్దల్లా-హి-వఅఖ్-వము-లిష్ - షహా-దతి-వ-అద్నా-అల్లా-తర్-తాబూ-ఇల్లా-అన్-తకూన-తిజార-తన్-హాజిరతన్-తుదీ-రూనహా-బైనకుమ్. ఫలైసతలైకుమ్-జునా-హున్-అల్లా-తక్తు-బూహా-వ-అష్‌హిదూ-ఇజా-తబా-యత్-తుమ్. వలా-యుజార్-కాతిబున్-వలా-షహీ-దున్-వఇన్-తఫ్-తలూ-ఫఇన్నహూ-ఫుసూఖుమ్-బికుమ్-వత్తఖుల్లాహ-వయు-అల్లిము-కుముల్లాహు-వల్లాహు-బికుల్లి-షైఇన్-తలీమ్.



282. ఓ విశ్వాసులారా! మీరు ఒకరితోనొకరు అప్పు బేరము ఒక నియమిత కాలము వఱకు చేసినచో, దానిని వ్రాసికొనుఁడు. మీలో పత్రము వ్రాయువాఁడు న్యాయముగా వ్రాయవలెను. మఱియు వ్రాయువాఁడు తనకు దేవుఁడు నేర్పినట్లు తిరస్కరింపకుండ వ్రాయవలెను. ఋణవంతుఁడు తనపై నున్న అప్పును చెప్పి వ్రాయింపవలెను. అతఁడు తన ప్రభువగు దేవునికి భయపడవలెను. దానిని తక్కువ చేయకూడదు. మఱియు అప్పు పుచ్చుకొన్నవాఁడు బుద్ధిహీనుఁడుగనో బలహీనుఁడుగనో తాను చెప్పి వ్రాయింపలేని వాఁడుగనో యుండిన ఆతని పోషణకర్త న్యాయముగా వ్రాయింపవలెను. మీలో నిద్దఱు మగవారిని సాక్షులుగా నుంచుకొనుఁడు. ఇద్దఱు మగవారు లేనిచో మీరిష్టపడు సాక్షులలో ఒక మగవాఁడును, ఇద్దఱు స్త్రీలును సాక్షులుగా నుండవచ్చును. ఆ ఇద్దఱు స్త్రీలలో నొకతె మఱచిపోయినచో రెండవయామె, ఆ మఱచి పోయిన యామెకు జ్ఞప్తి గల్గించును. పిలువఁబడునపుడు సాక్షులు వచ్చుటకు తిరస్కరింపఁగూడదు. అప్పుకొంచెమైనను, గొప్పదైనను దాని గడువువఱకు వ్రాయుటలో అశ్రద్ధ వహింపకుఁడు. అది దేవుని యొద్ద చాల న్యాయమైనదియును, సాక్ష్యమును స్థిరముగా నుంచు నదియును, మీరు సందేహములలో పడకుండ చేయునదియును, కాని మీరు ఒకరితో నొకరు చేయు బేరము రొక్కమైనచో దానిని వ్రాయకున్న మీ కేమియు దోషము లేదు. మీరు (నగదు) బేరము చేయునపుడు సాక్షుల నుంచుకొనుఁడు. మఱియు వ్రాయు వాఁడును సాక్షియు నష్టము పొందఁగూడదు. (వారు నష్టమును గలిగింపఁ గూడదు.) మీ రట్లు చేసినచో అది మీకు దోషకరము, మీరు దేవునికి భయపడుఁడు. దేవుఁడు మీకు నేర్పుచున్నాఁడు. దేవుఁడు సర్వము దెలిసినవాఁడు.

283. వఇన్-కున్తుమ్-అలా-సఫరిన్-వలమ్-తజిదూ-కాతిబన్ - ఫరిహానుమ్-మఖ్‌బూ-జతున్-ఫఇన్ అమిన-బత్-జుకుమ్-బత్‌జన్-ఫల్‌యు-అద్దిల్లజీ-తుమిన-అ-మా-నతహూ-వల్-యత్తఖిల్లాహ-రబ్బహూ-వ-లాతక్-తు-ముష్-షహా-దత-వమన్-యక్-తుమ్‌హా-ఫ-ఇన్నహూ-ఆసి-మున్-ఖల్బుహూ-వల్లాహు-బిమా-తత్-మ-లూన-తలీమ్. 284. లిల్లాహి-మాఫిస్-సమావాతి-వమా-ఫిల్-అర్‌జి-వఇన్-తుబ్దూ-మాఫీ-అన్-ఫుసి-కుమ్-ఔ-తుఖ్-ఫూహు-యు-హాసిబ్-కుమ్-బిహిల్లాహు-ఫయగ్-ఫిరు-లిమన్-యషాఉ-వయు-అజ్-జీబు-మన్-యషాఉ-వల్లాహు-తలా-కుల్లి-షైఇన్-ఖదీర్. 285. ఆమనర్-రసూలు-బిమా-ఉన్-జిల-ఇలైహి-మిర్ రబ్బిహీ-వల్-మూమినూన్-కుల్లున్-ఆమన-బిల్లాహి-వమలాఇ-కతిహీ-వకు-తుబిహీ-వరు-సులిహీ-లా-నుఫర్రిఖు-బైన-అహ-దిమ్-మిర్-రుసు-లిహీ-వఖాలూ-సమిఅన్నా-వఅత్-తీనా-గుఫ్-రానక-రబ్బనా-వ-ఇలైకల్-మసీర్. 286. లా-యుకల్లి-ఫుల్లాహు-నఫ్-సన్-ఇల్లా-వుస్-అహా-లహా-మాకసబ-బత్-వ-అలైహా-మక్-తసబ్-రబ్బనా-లాతు-ఆ-ఖిజ్-నా-ఇన్-నసీనా-ఔ-అఖ్-తేనా-రబ్బనా-వలా-తహ్-మిల్-అలైనా-ఇస్-రన్-కమా-హమల్ - తహూ-అలల్ల-జీన-మిన్-ఖబ్-లినా-రబ్బనా-వలా-తుహమ్మిల్-నా-మా-లా-తాఖత-లనా-బిహీ-వత్‌ఫు-తన్నా-వగ్-ఫిర్‌లనా-వర్-హమ్ నా-అన్త-మౌలానా-ఫన్-సుర్ - నా - తలల్-ఖౌమిల్ - కాఫిరీన్.



283. మీరు ప్రయాణమందుండి, వ్రాయువాఁడు మీకు దొరకనిచో సొమ్ము కుదువ పెట్టవలెను, ఒకరిపై నొకరికి నమ్మకము గలిగినచో నమ్మకముగా నిచ్చిన దానిని తిరిగి యాతఁడు వాపసు చేయవలెను. మఱియు నతడు తన ప్రభువగు దేవునికి భయపడవలెను. మీరు సాక్ష్యమును దాఁచకుఁడు, ఎవఁడు సాక్ష్యమును దాఁచునో నిశ్చయముగా వాని హృదయము పాపము లతోఁగూడినది. దేవుఁడు మీరు చేయునది బాగుగా నెఱుంగు చున్నాఁడు. 284. ఆకాశములలోను భూమిలోనున్న సర్వము దేవునిదే. మీరు, మీ మనస్సులలో నున్నది వెలిపుచ్చినను లేక దానిని దాచినను దేవుఁడు దానిలెక్క చూచును. ఆ పిదప దేవుఁడు తాను కోరిన వారిని క్షమించును. తానుకోరినవారిని శిక్షించును. దేవుఁడు సర్వశక్తుఁడు. 285. ప్రవక్త తన ప్రభువు నుండి తనకు నొసంగఁబడిన గ్రంథమును విశ్వసించెను. ముసల్మానులు కూడ విశ్వసించిరి. అందఱును దేవునిని ఆతని దూతలను ఆతని గ్రంథములను ఆతని ప్రవక్తలను విశ్వసించిరి. మేము ఆతని ప్రవక్తల మధ్య ఎట్టి వ్యత్యాసము పాటింపము అని చెప్పుదురు, మఱియు వారు మేమువింటిమి. విధేయుల మైతిమి. మాప్రభువా! నీ మన్నింపును వేఁడుకొనుచున్నారము. నీయొద్ద కు మరలివచ్చువారలము" అని పలికిరి. 286. దేవుఁడు ఏ యాత్మకైనను దాని శక్తికి మించిన భారము వేయఁడు. అది సంపాదించినది (పుణ్యఫలితము) దానికి లభించును. అది చేసిన పాపముల ఫలితము దానికే లభించును. ఓమా ప్రభువా! మేము మఱచినను లేక పొరపాటు పడినను మమ్ము పట్టకుము. ఓ మా ప్రభువా! మాకు ముందు గడచిన వారిపై నీవు వైచినట్టి భారమును మాపై మోపకుము. ఓ మా ప్రభువా! మేము సహింపలేని భారమును మాపై నుంచకుము. మమ్ము వదలిపెట్టుము. మమ్ము క్షమింపుము. మమ్ము కరుణింపుము. నీవే మాకు సహాయుఁడవు, కావున నీవు అవిశ్వాసులకు విరుద్ధముగా మాకు సహాయము చేయుము అని పలుకుఁడు.